http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 16 డిసెంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# సంక్రాంతికి పక్కా?



- తాజాగా ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ విస్తరణ కోసం అనుమతి తీసుకున్నారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచింది. కేబినెట్ 12 మందితో ఏర్పడింది.
- ఆరు పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయి. తాజాగా వాటి భర్తీకి లైన్ క్లియర్ అయింది.
- సామాజిక సమీకరణలకు కేబినెట్‌లో ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది

హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచింది. కేబినెట్ 12 మందితో ఏర్పడింది. ఆరు పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వాటి భర్తీకి లైన్ క్లియర్ అయింది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయింది. ఈ నేపథ్యంలో క్యాబినెట్ బెర్తుల ఖాళీలు భర్తీ చేసేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కసరత్తు మొదైలంది. కాంగ్రెస్ మార్కు రాజకీయాలు రాష్ట్రంలో ఊపందుకున్నాయి. తాజాగా ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ విస్తరణ కోసం అనుమతి తీసుకున్నారు. ఆరుగురి పేర్లు ఖరారు చేసుకుని వస్తారని తెలుస్తోంది. దీంతో ఆశావహులు అలర్ట్ అయ్యారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కూడా మరో జాబితాతో ఢిల్లీ వెళ్లారు. ఆయన ప్రధానంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుతోపాటు మరికొంత మంది కోసం లాబీయింగ్ చేస్తున్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా భట్టిని కలిశారు. తన పేరు సిఫారసు చేయాలని కోరారని సమాచారం.ఇదిల ఉంటే.. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఢిల్లీలో రచ్చ చేశారు. పార్టీలో పాత వారికన్నా కొత్తవారికి ప్రాధాన్యం ఇస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస మున్షికి - మిగతా3లో



## రీజనల్ రింగ్ రోడ్డుకు మహర్ధశ

రీజనల్ రింగు రోడ్డు సూపర్ గేమ్ ఛేంజర్

- ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సగం తెలంగాణ అభివృద్ధి
- ఇప్పటికే ఉత్తర భాగం భూసేకరణ దాదాపు పూర్తయింది
- తెలంగాణ మణిహారంగా చేపడుతున్న రీజినల్ రింగు రోడ్డుపై కీలక అప్డేట్ వచ్చింది.

హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు సూపర్ గేమ్ ఛేంజర్ అని ప్రభుత్వ పెద్దలు వెల్లడిస్తున్నారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సగం తెలంగాణ అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగు రోడ్డు నుంచి సుమారు 40 కి.మీ దూరం నుంచి ఈ ప్రాజెక్టును ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఉత్తర, దక్షిణ భాగాలుగా ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఉత్తర భాగం భూసేకరణ దాదాపు పూర్తయింది.తెలంగాణ మణిహారంగా చేపడుతున్న రీజినల్ రింగు రోడ్డుపై కీలక అప్డేట్ వచ్చింది. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఢిల్లీ పర్యటనలో - మిగతా3లో




## 'మహా' మంత్రివర్గ విస్తరణ

- 37 మంది ప్రమాణస్వీకారం
- ఫడ్నవీస్ క్యాబినెట్‌లోకి ధనుంజయ్ ముండే.. పంకజ్ ముండే..
- మంత్రులుగా సరిగ్గా పని చేయని వారిని ఏక్ నాథ్ షిండే గ్రూప్ నుంచి నలుగురు, బీజేపీ నుంచి ముగ్గురు, అజిత్ పవార్ గ్రూప్ నుంచి ఇద్దరిని తప్పిస్తారని సమాచారం
- మహారాష్ట్ర క్యాబినెట్ విస్తరణపై ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో చర్చించారని సమాచారం


# అరాచక పాలన మరువం

- కేసీఆర్‌కు మహేశ్ కుమార్ గౌడ్ కీలక లేఖ
- ఏడాది కాలంలోని కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల వివరాలతో లేఖ
- రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందెవరు? అంటూ ప్రశ్నల వర్షం
- సెంటిమెంట్ పేరుతో రెండుసార్లు అధికారంలోకి వచ్చి మీరు గడీల పాలనతో ప్రజలకు కన్నీరు మిగిల్చారు.
- నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ఉద్యమించి.. పీఠమెక్కాక మాయమాటలతో పాలించారు



హైదరాబాద్


కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు నిరంతరం బురద జల్లుతూ ప్రజలను తప్పుదారి పట్టించడం మానుకోవాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. ఆరు పేజీల బహిరంగ లేఖలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పోరాటం చేసిందెవరు? దాని ఫలితం అనుభవించిందెవరు? మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని ఇస్తే అప్పుల పాలు చేసిందెవరు? అంటూ సవాలక్ష ప్రశ్నలతో బహిరంగ లేఖను పంపారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఆ లేఖలో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలపై స్పష్టత ఇచ్చే దిశలో తాను ఈ లేఖ రాస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనతోనే తెలంగాణ వెనకబాటుకు గురైందని ఆరోపించారు. సెంటిమెంట్ పేరుతో రెండుసార్లు ముఖ్యమంత్రి కుర్చీలోకి వచ్చిన కేసీఆర్, గడీల పాలన చేసి ప్రజలకు కన్నీరు మిగిల్చారని విమర్శించారు. రాష్ట్రానికి గుండెకాయలాంటి సచివాలయానికి - మిగతా3లో



జమిలి ఎన్నికల బిల్లుపై


## వెనక్కి తగ్గిన కేంద్రం

- ఒకే దేశం - ఎన్నిక బిల్లుపై కేంద్రం పునరాలోచన..?
- రేపు పార్లమెంట్‌లో బిల్లు పెట్టేది అనుమానమే..!
- తాజాగా సవరించిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో సోమవారం నాటి ఎజెండాలో ఈ రెండు బిల్లులను తొలగించింది
- పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20న ముగియనున్నారు.
- రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు- 2024, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ బిల్లు), 2024కి ఆమోద ముద్ర వేసింది.



## ఈవీఎంలపై విశ్వాసం లేకుంటే...

- ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు
- గెలిచినప్పుడు ఎన్నికల ఫలితాలను అంగీకరించినప్పుడు, ఓడిపోయినప్పుడు ఈవీఎంలను తప్పుపట్టరాదు
- ఓటింగ్ మిషన్లను విశ్వసించనప్పుడు ఎన్నికల్లో పోటీకి పార్టీలు దూరంగా ఉండాలి
- సిద్ధాంతాల పరంగానే కానీ పక్షపాతంతో తాను మాట్లాడటం లేదు
- సెంట్రల్ విస్టా వంటి మౌలిక వసతుల ప్రాజెక్టుకు తాను సపోర్ట్ చేశా




## పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటరు

- గద్దర్ అన్నది అర్ధ శతాబ్దపు పోరాటం
- పదవులకోసం ఆశ పడకుండా తన తండ్రి పోరాటాన్ని, చరిత్రను రేపటి భావి తరానికి అందించడానికి మంచి ప్రయత్నాన్ని సూర్యం తీసుకున్నారు
- దశాబ్దాల్లో జరిగిన ప్రతి పోరాటంలో గద్దరన్న ఉన్నారు
- విప్లవ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత ఉద్యమం ప్రతి దాంట్లో న్యాయం వైపున నిలిచి అన్యాయాన్ని ప్రశ్నించారు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

# బీఆర్ఎస్ నేతలకు సవాల్, చర్చకు సిద్ధమా

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు
- బీఆర్ఎస్ పాలనలో రూ. 7,11,911 కోట్ల అప్పులను తెలంగాణ ప్రజలకు మిగిల్చారు
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యుత్ బిల్లులు కట్టకుండా వదిలేశారు



ఖమ్మం

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక అంశాలపై తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని భట్టి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో రూ. 7,11,911 కోట్ల అప్పులను తెలంగాణ ప్రజలకు మిగిల్చారని భట్టి ఆరోపించారు. వారి హయాంలో చేసిన అప్పులపై తాము ఎక్కడైనా చర్చకు సిద్ధమంటూ భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు - మిగతా3లో

# 'మహా' మంత్రివర్గ విస్తరణ

**ముంబై:** మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ సారథ్యంలోని 'మహాయుతి' ప్రభుత్వంలో కొత్తగా 37 మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బీజేపీ నుంచి 19 మంది, 11 మంది షిండే శివసేన నుంచి, ఏడుగురిని ఎన్సీపీ నుంచి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నాగపూర్‌లోని రాజ్‌భవన్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ సీపీ రాధాకృష్ణ కొత్త ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. డిసెంబర్ 5న ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్, ఉపముఖ్యమంత్రులుగా అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండే ప్రమాణం చేశారు. అనంతరం తొలిసారి ఆదివారం మంత్రివర్గ విస్తరణ జరిగింది.

**కొత్త మంత్రులు వీరే**



బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, రాధాకృష్ణ విఖే పాటిల్, ఆశిష్ షెలార్, చంద్రకాంత్ పాటిల్, గిరీష్ మహాజన్, గణేష్ నాయక్, మంగళ్ ప్రతాప్ లోథా, జయకుమార్ రావల్, పంకజ ముండే, అతుల్ సావే మంత్రులుగా ప్రమాణస్వీకారం నుంచి. కాగా, షిండే శివసేన నుంచి దాదా భుసే, శంభురాజ్ దేశాయ్, సంజయ్ రాథోడ్, గులాబ్‌రావు పాటిల్, ఉదయ్ సామంత్ ప్రమాణస్వీకారం చేసిన వారిలో ఉన్నారు. అజిత్ పవార్ ఎన్సీపీ నుంచి మాణిక్రావు కోకటే, దత్తాత్రేయ్ విఠోభా భర్నే, హసన్ ముష్రిఫ్, అదితి సునీల్ టట్కరే, ధనంజయ్ ముండే ప్రమాణస్వీకారం చేశారు.

**ఒకే దశలో ఎన్నికలు**

288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబర్ 20వ తేదీన ఒకే దశలో ఎన్నికలు జరిగాయి. నవంబర్ 23న ఫలితాలు వెలువడ్డాయి. మహాయుతి కూటమి 230 స్థానాలను కైవసం చేసుకుని మరోసారి అధికార పగ్గాలు చేపట్టింది. కేబినెట్ విస్తరణలో భాగంగా 37 మందికి చోటు కల్పించగా, మహా క్యాబినెట్‌లో గరిష్టంగా 43 మందిని తీసుకునే అవకాశం ఉంటుంది.

# జమిలి ఎన్నికల బిల్లుపై వెనక్కి తగ్గిన కేంద్రం

**న్యూఢిల్లీ :** ఒకే దేశం–ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తున్నది. వాస్తవానికి, సోమవారం పార్లమెంట్‌లో బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ క్రమంలో రాజ్యాంగం (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లులను సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు జాబితా చేసింది. తాజాగా సవరించిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో సోమవారం నాటి ఎజెండాలో ఈ రెండు బిల్లులను తొలగించింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20న ముగియనున్నారు. గురువారం కేబినెట్ రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు– 2024, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ బిల్లు), 2024కి ఆమోద ముద్ర వేసింది.

ఆ తర్వాత శుక్రవారం సాయంత్రం బిల్లులకు సంబంధించిన ప్రతులను సభ్యులకు పంపిణీ పూర్తయ్యింది. ఈ క్రమంలో కేంద్రం బిల్లులను ప్రవేశపెడుతుందా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి జమిలీ ఎన్నికల కోసం రాజ్యాంగంలో కొత్తగా 82ఎ అధికరణను చేర్చాల్సి రానున్నది. పార్లమెంట్ పదవీకాలంలో మార్పు కోసం 83 అధికరణ, అసెంబ్లీ పదవీకాలం సవరణ కోసం 327 అధికరణను సవరించాల్సి ఉంటుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ సిఫారసుల మేరకు రాజ్యాంగ (129వ సవరణ) బిల్లును కేంద్రం రూపొందించిన విషయం తెలిసిందే. ముసాయిదా బిల్లుల ప్రకారం సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ మొదటి సమావేశానికి రాష్ట్రపతి నోటిఫై చేసిన తేదీ నుంచి ఏకకాల ఎన్నికలు అమలులోకి వస్తాయి.

రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం.. ఈ నియమిత తేదీ తర్వాత ఎన్నికైన అన్ని రాష్ట్రాల అసెంబ్లీల పదవీ కాలాలు, లోక్‌సభ పూర్తికాల వ్యవధితో పాటు ముగిసేలా తగ్గిస్తారు. తద్వారా ఏకకాల ఎన్నికలకు మార్గం సుగమమవుతుంది. 2024 లోక్‌సభకు సంబంధించి మొదటి సమావేశం ముగిసిందున.. తదుపరి లోక్‌సభ ఎన్నికలు 2029లో జరుగుతాయి. ఆ లోక్‌సభ తొలి సమావేశంలో రాష్ట్రపతి నోటిఫై చేస్తే.. ఆ లోక్‌సభ పూర్తి పదవీ కాలం ఉంటే 2034లో తొలి విడత జమిలీ ఎన్నికలు జరుగుతాయి. బిల్లు ప్రకారం అసెంబ్లీలకు ఉన్న నిబంధనలు కేంద్ర పాలిత ప్రాంతాలైన ఢిల్లీ, జమ్మూ కశ్మీర్, పుదుచ్చేరికి వర్తిస్తాయి. కొత్త



జమిలి ఎన్నికల బిల్లు ప్రకారం నిర్దేశిత కాల పరిమితి కన్నా ముందే పార్లమెంట్, రాష్ట్ర, యూటీల అసెంబ్లీలు రద్దయితే, ఆయా అసెంబ్లీలకు, పార్లమెంట్‌కు మిగిలి ఉన్న కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు జరుగుతాయి.

**డిసెంబర్ 16న..**

నవంబర్ 25వ తేదీన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేందుకు మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. లోక్‌సభ ముందుకు ఈ బిల్లును సోమవారం అంటే డిసెంబర్ 16వ తేదీ తీసుకు వచ్చేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. ఆ క్రమంలో లోక్‌సభ బిజినెస్‌లో సైతం దీనిని పొందు పరిచింది.

**కేంద్ర మంత్రులు సైతం..**

ఈ బిల్లుతో పాటు మరో బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘవాల్ సభలో ప్రవేశపెడతారని ఇప్పటికే కేంద్రం సైతం ఓ స్పష్టమైన ప్రకటన చేసింది. అయితే లోక్‌సభలో బిజినెస్ జాబితా నుంచి ఈ రెండు బిల్లులను తొలగించింది. రివైజ్ చేసిన లోకసభ బిజినెస్‌లో జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లులు లేవు. ఈ సమావేశాల్లోనే జమిలి బిల్లులు పార్లమెంటు ముందుకు తీసుకురానున్నట్లు పలువురు కేంద్ర మంత్రులు ఇప్పటికే ప్రకటించారు. అలాంటి వేళ.. ఈ బిల్లు ఆమోదింప చేసుకొనేందుకు మోదీ ప్రభుత్వం సందిగ్దంలో పడడంపై సర్వత్ర సందేహాలు వ్యక్తమవుతోన్నాయి.

**ఎందుకంటే..**

సార్వత్రిక ఎన్నికలతో పాటు అన్ని రాష్ట్రాలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది. అందుకోసం జమిలి ఎన్నికల నిర్వహించాలని భావిస్తోంది. ఎందుకంటే.. ప్రతి ఏటా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎక్కడో అక్కడ..ఎప్పుడో అప్పుడు ఎన్నికలు లేదా ఉప ఎన్నికలు జరుగుతునే ఉంటాయి. దీంతో ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం.. అలాగే వివిధ రాష్ట్రాల్లో అధికార యంత్రాంగం అంతా ఆయా ఎన్నికల క్రతువులో పాల్గొంటున్నాయి.

**ఆ సమస్యల నుంచి..**

దాంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతోన్నాయి. ఈ తరహా సమస్యల నుంచి బయట పడేందుకు జమిలి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తుంది. అందుకోసం ఈ బిల్లును ఆమోదింప చేసుకొనేందుకు ప్రయత్నం చేస్తుంది. అలాంటి వేళ.. ఇలా చివరి నిమిషంలో మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గడం పట్ల పలు సందేహాలకు తావిస్తోంది.

## కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయడం ఇష్టం లేక..

# చేతి వేళ్లు నరుక్కున్న వ్యక్తి

అహ్మదాబాద్: బంధువుకు చెందిన సంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఆ జాబ్ పట్ల విసిగిపోయాడు. పని మానేయడంపై తన బంధువుకు చెప్పే ధైర్యం చేయలేకపోయాడు. దీంతో కంప్యూటర్ ఆపరేటర్ పనికి అనర్హుడయ్యేందుకు తన చేతి వేళ్లను నరుక్కున్నాడు. చేతబడి కోసం ఎవరో ఈ పని చేసినట్లు నమ్మించేందుకు ప్రయత్నించాడు. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. 32 ఏళ్ల మయూర్ తారాపరా తన బంధువుకు చెందిన వజ్రాల సంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఆ పని పట్ల విసిగిపోయిన అతడు జాబ్ మానేయాలనుకున్నాడు. అయితే ఈ విషయాన్ని బంధువుకు చెప్పే ధైర్యం చేయలేకపోయాడు. కాగా, డిసెంబర్ 8న రాత్రి పది గంటల సమయంలో బైక్‌పై స్నేహితుడి ఇంటికి తారాపరా బయలుదేరాడు. అమ్రోలిలోని వేదాంత సర్కిల్ సమీపంలోని రింగ్‌రోడ్ వద్ద బైక్ ఆపాడు. కొనుగోలు చేసిన పదునైన కత్తితో ఎడమ చేతిలోని నాలుగు వేళ్లను నరుక్కున్నాడు. నరుక్కున్న వేళ్లను, కత్తిని ఒక సంచిలో ఉంచి దూరంగా విసిరేశాడు. రక్తం కారకుండా మోచేతి దగ్గర తాడు




కట్టుకున్నాడు. ఫ్రెండ్స్‌కు ఫోన్ చేయగా అక్కడకు వచ్చి అతడ్ని హాస్పిటల్‌కు తరలించారు. మరోవైపు బైక్‌పై వెళ్తున్న తనకు కళ్లు తిరగడంతో అక్కడ అచేతనంగా పడిపోయినట్లు పోలీసులకు తారాపరా తెలిపాడు. పది నిమిషాల తర్వాత స్పృహలోకి వచ్చినప్పుడు ఎడమ చేతి నాలుగు వేళ్లు నరికివేయడాన్ని గమనించినట్లు చెప్పాడు. చేతబడి కోసం ఎవరో ఈ పనిచేసినట్లు అనుమానం వ్యక్తం చేశాడు. తారాపరా ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. సాంకేతిక, నిఘా ఆధారాలు సేకరించారు. దీంతో తారాపరానే తన చేతి వేళ్లను నరుక్కున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయడం ఇష్టం లేక ఇలా చేశాడని పోలీస్ అధికారి తెలిపారు. ఒక బ్యాగ్‌లో మూడు వేళ్లు, మరో బ్యాగ్‌లో కత్తిని కనుగొని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఢిల్లీ ఎన్నికల కోసం ఆప్ తుది జాబితా.. న్యూఢిల్లీ నుంచి అరవింద్ కేజ్రీవాల్ పోటీ



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితా విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి మంత్రి సౌరభ్ భరద్వాజ్, బాబర్‌పూర్ నుంచి గోపాల్ రాయ్ బరిలోకి దిగుతున్నారు. శకుర్ బస్తీ నుంచి సత్యేంద్ర కుమార్ జైన్, రాజిందర్ నగర్ నుంచి దుర్గేష్ పాఠక్ పోటీ చేయనున్నారు. కాగా, తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. తమ పార్టీ పూర్తి విశ్వాసంతో, సన్నాహాలతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. 'బీజేపీ కనిపించదు. సీఎం ఫేస్ వ్యక్తి, బృందం, ప్రణాళిక, ఢిల్లీపై దృష్టి వారికి లేదు. వారికి ఒకే ఒక్క నినాదం ఉంది. 'కేజ్రీవాల్‌ను తొలగించండి'. ఈ ఐదేళ్లలో ఏమి చేశారో వారిని అడగండి. 'కేజ్రీవాల్‌ను మేం దుర్భాషలాడాం' అని చెబుతారు' అని విమర్శించారు. మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

## ఈవీఎంలపై విశ్వాసం లేకుంటే...



**న్యూఢిల్లీ:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై కాంగ్రెస్ అభ్యంతరాలను జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తోసిపుచ్చాడు. 'ఇండియా' కూటమిలో ఒమర్ అబ్దుల్లా నేషనల్ కాన్ఫరెన్స్ భాగస్వామిగా ఉండటంతో పాటు కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీ–కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. కాంగ్రెస్ పార్టీ తరచు ఈవీఎంలపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో పాటు బ్యాలెట్ ఎన్నికలకు డిమాండ్ చేస్తోంది. హర్యానా, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ఈవీఎంల వినియోగంపై మరింత దాడి చేసింది. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా పీటీఐకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. గెలిచినప్పుడు ఎన్నికల ఫలితాలను అంగీకరించినప్పుడు, ఓడిపోయినప్పుడు ఈవీఎంలను తప్పుపట్టరాదని అన్నారు. "ఇదే ఈవీఎంలతో వందకు పైగా ఎంపీలను గెలిచినప్పుడు పార్టీ విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నారు. ఆ తర్వాత కొద్దినెలలకే ఎన్నికలు ఫలితాలు మీ అంచనాలకు అనుగుణంగా రానప్పుడు ఈవీఎంలు మీకు నచ్చకుండా పోతున్నాయి" అని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ఓటింగ్ మిషన్లను విశ్వసించనప్పుడు ఎన్నికల్లో పోటీకి పార్టీలు దూరంగా ఉండాలన్నారు. బీజేపీ ప్రతినిధి తరహాలో మీ మాటలు ఉన్నాయని మీడియా అడిగినప్పుడు "అలాంటిదేమీ లేదు.. ఒప్పు ఎప్పుడూ ఒప్పే" అని ఆయన సమాధానమిచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో తాను ఓడినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. సిద్ధాంతాల పరంగానే కానీ పక్షపాతంతో తాను మాట్లాడటం లేదని, సెంట్రల్ విస్టా వంటి మౌలిక వసతుల ప్రాజెక్టుకు తాను సపోర్ట్ చేశానని విషయాన్ని గుర్తు చేసారు. ఢిల్లీలో సెంట్రల్ విస్టా ప్రాజెక్టు మంచిదేని, అలాగే కొత్త పార్లమెంటు భవనం నిర్మాణం చాలా మంచి ఆలోచన అని తాను నమ్ముతానని అన్నారు. పాత పార్లమెంటు భవనం మనుగడ కాలం తగ్గినందున కొత్త పార్లమెంటు భవనం అవసరం ఉందని చెప్పారు. జమ్మూ కశ్మీర్‌లో గత నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఫలితాలపై ఒమర్ అబ్దుల్లా అసంతృప్తితో ఉన్నారంటూ వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా తాజా వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంపై కాంగ్రెస్ పెద్దగా దృష్టి పెట్టకుండా తమపైనే ఎక్కువగా కాంగ్రెస్ ఆధారపడిందని పలువురు ఎన్సీ నేతలు సైతం వ్యాఖ్యానించారు. 90 మంది సభ్యుల జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ఎన్సీ 42 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 6 సీట్లు దక్కించుకుంది


## భార్యతో కలిసి ఆప్‌లో చేరిన.. బీజేపీ నేత రమేష్ పెహల్వాన్



**న్యూఢిల్లీ:** బీజేపీ నేత రమేష్ పెహల్వాన్ తన భార్య కుసుమలతతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో ఆదివారం చేరారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం తీసుకున్నారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నేతలు ఆప్‌లో చేరారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు పోటీలో ఉన్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితాను ఆప్ ఆదివారం విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

# పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటరు

పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో గద్దర్ రచనల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరై మాట్లాడుతూ.. గద్దర్ అన్నది అర్ధ శతాబ్దపు పోరాటమన్నారు. పదవులకోసం ఆశ పడకుండా తన తండ్రి పోరాటాన్ని, చరిత్రను రేపటి భావి తరానికి అందించడానికి మంచి ప్రయత్నాన్ని సూర్యం తీసుకున్నారని అభినందించారు. దశాబ్దాల్లో జరిగిన ప్రతి పోరాటంలో గద్దరన్న ఉన్నారన్నారు. విప్లవ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత ఉద్యమం ప్రతి దాంట్లో న్యాయం వైపున నిలిచి అన్యాయాన్ని ప్రశ్నించారన్నారు. మలిదశ ఉద్యమంలో గద్దర్ అన్నను కలిసే అదృష్టం కలిగిందని.. వంద ఉపన్యాసాల సారం గద్దరన్న ఒక్క పాట ద్వారా చెబుతారన్నారు. చాలా సామాన్య పదాలతో ప్రజల హృదయాలల్లోకి చేరే విధంగా గద్దరన్న పాటలు ఉంటాయన్నారు. గద్దరన్న భౌతికంగా మన మధ్య లేకపోయిన పాట ఉన్నన్ని రోజులు గద్దరన్న సజీవంగానే ఉంటారని.. పొడుస్తున్న పొద్దుమీద పాట తెలంగాణ ఉద్యమాన్ని, సమాజాన్ని ఉర్రుతలూగించి ప్రజల్లో చైతన్యాన్ని



నింపిందన్నారు. 2008లో తెలంగాణ కోసం రాజీనామా చేసిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎంపీలపై తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి అభ్యర్థులను పెట్టాలని నిర్ణయిస్తే అది తప్పని వాదించిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి, కేసీఆర్‌కు అండగా గద్దర్ నిలబడ్డారన్నారు. తూప్రాన్‌లో నీళ్లులేవు, హల్దీ వాగులో నుంచి వాటిక చెరువుకి లిఫ్ట్ పెట్టాలని గద్దర్ కోరితే ఎనిమిది నెలల్లోనే పూర్తి చేసి.. ఆయనతోనే ప్రారంభించామన్నారు. తెలంగాణ వచ్చాక జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని గద్దర్ లేఖ రాస్తే వారికి వెంటనే ఒక్క సంతకంతో జీతాలు కేసీఆర్ పెంచారని.. అది గద్దర్‌కు కేసీఆర్ ఇచ్చిన గౌరవమన్నారు. సిద్ధిపేటలో గద్దరన్న విగ్రహం పెట్టడం మాకు చాలా గౌరవమని.. పెట్టించే బాధ్యత నాది అంటూ హామీ ఇచ్చారు.


గద్దరన్న జీవిత చరిత్ర పైన ఒక డాక్యుమెంటరీ తీస్తే తాను సహకారం అందిస్తానన్నారు. స్వతంత్రం వచ్చి ఇన్ని ఏళ్లు అవుతున్నా ఇంకా సమాజంలో అసమానతలు ఉన్నాయన్నారు. అవి చెరిపేయాలంటే గద్దరన్న ఆలోచలు ముందుకు తీసుకోవాలన్నారు. ఎప్పటి వరకైతే ప్రభుత్వం ప్రజల ఆలోచలను తీసుకవెళ్లదో, అణిచివేత ఉంటదో అక్కడ ప్రభుత్వ అవార్డులకు అర్థం లేదనే మాట ఆ రోజు గద్దర్ చెప్పారని.. నేడు నందిని సిధారెడ్డి తిరస్కరించి చూపించారన్నారు. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తెలంగాణ తల్లి చేతిలో బతుమ్మను మాయం చేసిన రేవంత్ రెడ్డి అవార్డు ఇస్తే తృణప్రాయంగా తిరస్కరించిన నందిని సిధారెడ్డి అని.. ఆయన మన సిద్దిపేట బిడ్డ కావడం నిజంగా గర్వకారణమన్నారు. త్వరలోనే గద్దర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ఒక భారీ బహిరంగ సభను సిద్దిపేటలో నిర్వహించుకుందామన్నారు.

# అరాచక పాలన మరువం

-మొదటిపేజీ తరువాయి

రాకుండా ఫాంహౌస్‌కే పరిమితమై పాలన సాగించారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. మొదటి ముఖ్యమంత్రిగా దళితుడిని చేస్తానని చెప్పి, తిమ్మిని బమ్మిని చేసి కేసీఆర్ సీఎం కుర్చీలో కూర్చున్నారని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఉద్యమించి, మాయమాటలతో పీఠమెక్కిన కేసీఆర్ అన్యాయంతో పాలన సాగించారని విమర్శించారు.

ఉద్యమంలో కవులు, కళాకారులు, మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు ఇలా సబ్బండ వర్గాలు ప్రాణాలకు తెగించి పోరాడితే చివరకు కేసీఆర్ రాష్ట్రాన్ని తమ కుటుంబ సభ్యుల కబంధ హస్తాల్లో బంధించి భ్రష్టు పట్టించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పెత్తందారి సర్కార్ వల్ల విసిగిపోయిన ప్రజలు ఆ పాలనకు చరమగీతం పాడారని విమర్శించారు. అయినా కల్వకుంట్ల కుటుంబ సభ్యుల్లో కానీ, ఆ పార్టీ నేతల్లో కానీ ఎలాంటి మార్పు రాలేదని



ఆరోపించారు.

**బీఆర్ఎస్ అసత్యాల ప్రచారం**

తెలంగాణ ఏర్పాటుకు సబ్బండ వర్గాలు పోరాడగా, సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చినట్లు విశ్వసించి ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారని వివరించారు. ప్రజలు తమకు అధికారం కట్టబెడితే ఓర్వలేక బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, ఆ పార్టీ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదే పంథాలో సాగితే మీకు తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. మూసీ పునరుజ్జీవనం కోసం అవినీతి జరిగిందని కేటీఆర్ గగ్గోలు పెడుతున్నారని ఆరోపించిన మహేశ్?కుమార్ గౌడ్, ఆ ప్రాజెక్టు డీపీఆర్ కోసం కేవలం రూ.150 కోట్లు ఖర్చు చేశామని, అంతకు మించి రూపాయి కూడా అదనంగా వ్యయం చేయలేదన్న వాస్తవాన్ని కేసీఆర్ గ్రహించాలన్నారు.

**అందె శ్రీపై కక్ష**

జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గీత రచయిత అందె శ్రీపై మీరు కక్ష గట్టి అవమానించారని, పదేళ్లు అధికారిక గీతం లేకుండా వ్యవహరించినట్లు ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గీతాన్ని అధికారికంగా ప్రకటించడంతో పాటు ఆ రచయితను గౌరవించుకోవడం తాము గర్వంగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు అవాకులు చెవాకులు పేల్చడం మానుకునేలా కేసీఆర్ చూస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్డుకు మహర్దశ

-మొదటిపేజీ తరువాయి

భాగంగా కేంద్ర మంత్రి గడ్కరీతో సమావేశమైన సీఎం రాష్ట్రానికి సంబంధించి పలు జాతీయ రహదారులు, ఇతర రహదారుల వివరాలను తెలియజేసి సత్వరం అనుమతులు మంజూరు చేయాలని కోరారు. 2017లోనే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని 161 ౦౦ జాతీయ రహదారిగా ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని చెప్పారు. మిగిలినవి కూడా పూర్తి చేస్తామమని త్వరితగతిన పనులు ప్రారంభించేందుకు ఆర్థిక పరమైన అనుమతులు ఇవ్వాలని కోరారు. అందుకు గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు సీఎంవో వర్గాలు వెల్లడించాయి. ఇక దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలంను హైదరాబాద్ నగరంతో అనుసంధానించే ఔఊ-765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని చెప్పారు. ఆ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, అందుకు 2024-25 బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ ఏపీలోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్య నగరాలైన హైదరాబాద్-విజయవాడ (ఎన్.హెచ్-65) రహదారిని 6 వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. పర్వత్ మాల ప్రాజెక్ట్‌లో యాదగిరి గుట్ట దేవాలయం, నల్గొండ పట్టణంలోని హనుమాన్ కొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద రోప్ వేలను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. గోదావరి, కృష్ణా నదులపై గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతాల్లో.. ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉన్న 10 చోట్ల పాంటూన్ బ్రిడ్జిలు మంజూరు చేయాలన్నారు. నల్గొండ జిల్లాల్లో ఎన్.హెచ్-65 పక్కన 67 ఎకరాల ప్రభుత్వ భూమిలో ట్రాన్స్ పోర్ట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలిసిన వారిలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పలువురు ఎంపీలు ఉన్నారు.

# రేవంత్ ధైర్యం ఏమిటీ

**హైదరాబాద్ :** అల్లు అర్జున్ అరెస్టు పై జరుగుతున్న చర్చ రెండు తెలుగు రాష్ట్రాలలో రాజకీయంగా సంచలనం సృష్టి స్తోంది. అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారాన్ని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఖండించారు. ట్విట్టర్ వేదికగా రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శించారు.అల్లు అర్జున్ అరెస్టుకు సంబంధించి.. తన ప్రమేయం ఏ మాత్రం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని వివరించారు. పుష్ప సినిమా విడుదలకు ముందు రోజు రాత్రి హైదరాబాద్లోని ఆర్టీసీ ఎక్స్ రోడ్డు సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోయిందని.. ఆమె కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకే పోలీసులు చర్యలు తీసుకున్నారని.. అరెస్ట్ కంటే ముందు అల్లు అర్జున్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారని రేవంత్ వివరించారు. ఆ తర్వాత రేవంత్ అంతటితోనే ఆగలేదు. ఢిల్లీలో విలేకరులతో జరిగిన చిట్ చాట్ లో సంచలన వ్యాఖ్యలు చేశారు. " ఆయన ఏమైనా సరిహద్దుల్లో యుద్ధం చేశాడా? నాలుగు సినిమాలు చేశాడు.. అందులో పెట్టుబడి పెట్టాడు.. అంతకంటే ఎక్కువ పైసలు సంపాదించాడు. ఇవాళ ఏదో ఆయన అరెస్టు ను రకరకాలుగా చిత్రీకరించడం సరికాదని" రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దీంతో ఒక్కసారిగా మీడియాలో సంచలనం నమోదయింది. మీడియా కూడా అల్లు అర్జున్ అరెస్ట్ విషయాన్ని పక్కనపెట్టి.. అతడికి బెయిల్ వచ్చిన విషయాన్ని ప్రస్తావించడం మానేసి.. రేవంత్ చేసిన వ్యాఖ్యలకే ప్రాధాన్యం ఇవ్వడం మొదలు పెట్టింది. మొదట్లో చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఆ తర్వాత అతడేమైనా సరిహద్దులో యుద్ధం చేసిన సైనికుడా? అని వ్యాఖ్యానించడంతో అల్లు అర్జున్ అరెస్టు వెనుక ఎవరు ఉన్నారో తెలిసిపోయింది. వాస్తవానికి రేవంత్ రెడ్డి ఇటీవల నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత విషయంలో కూడా ఇటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ అల్లు అర్జున్ విషయంలో మాత్రం మొహమాటం లేకుండా చెప్పేశారు. ఓ ఆంగ్ల న్యూస్ ఛానల్ చేసిన ఇంటర్వ్యూలోనూ రేవంత్ దూకుడుగానే మాట్లాడారు. అల్లు అర్జున్ అరెస్టుపై మొహమాటం లేకుండా స్పందించారు. ఏమైనా ఇండియా, పాకిస్తాన్ బోర్డర్ లో నిల్చొని యుద్ధం చేశాడా?, అతను కేవలం ఒక సినిమా హీరో. ఈ దేశం లో సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ లాంటి సూపర్ స్టార్స్ అరెస్ట్ అవ్వలేదా?, పుష్ప 2 చిత్రానికి నిర్మాతలు కోరిన వెంటనే మేము బెనిఫిట్ షోస్ కి అనుమతిని ఇచ్చాము. సరైన ప్రోటోకాల్స్ లేకుండా ఆయన థియేటర్ కి వచ్చాడు. కారెక్కి నమస్కారం చేస్తూ ర్యాలీ కూడా చేసాడు. అలా చేయడం వల్లనే అక్కడ పరిస్థితులు అదుపు తప్పాయి. అతని కారణంగా ఒక మహిళ చనిపోయింది. ఒక పసి బిడ్డ చావు బ్రతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నాడు. దీనిని మేము తేలికగా వదిలేయాలా?, దీనిపై మేము కేసు పెట్టి చర్యలు తీసుకోకపోయితే , జనాలు పెట్టలేదని మమ్మల్ని అడగరా?, తప్పు ఎవరు చేసినా తప్పే చట్టానికి ఎవ్వరూ అతీతులు కారు' అంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.'అల్లు అర్జున్ సైలెంట్ గా వచ్చి సినిమా చూసి వెళ్లిపోకుండా, కారు ఎక్కి చాలా హంగామా సృష్టించాడు. జనాలు ఎక్కువ ఉన్న చోట ఒక సెలబ్రిటీ వస్తే ఎలా ఉంటుందో అతనికి ఆ మాత్రం తెలియదా?, పోలీసులు వద్దని చెప్తున్నా కూడా లెక్క చేయకుండా ప్రోటోకాల్స్ ని ధిక్కరిస్తే ఏమి చెయ్యాలో మీరే చెప్పండి. అతనికి స్పెషల్ షో చూడాలని అనిపిస్తే ఇంట్లో హోమ్ థియేటర్ ఉంది , లక్షణంగా చూసుకోవచ్చు కదా, ఇలా లేనిపోని హంగామా సృష్టించడం ఎందుకు' అంటూ ఆయన సూటి ప్రశ్నలు వేసాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యింది. అల్లు అర్జున్ తీరుని తప్పు పెట్టేవాళ్ళు కొందరుంటే, మరి కొందరు మాత్రం ఆయనని సమర్థిస్తున్నారు. " ఒక సినీ నటుడు తన సినిమాను ఇంట్లో చూసుకోవచ్చు. లేకుంటే హోమ్ థియేటర్లో చూసుకోవచ్చు. అంతేగాని అంతమంది జనం వచ్చినచోటకు కార్లో చేయి ఊపుతూ రావడం వల్ల జనం భారీగా వచ్చారు. ఆ సమయంలో వారందరినీ కంట్రోల్ చేయడం పోలీసుల వల్ల కాలేదు. అందువల్లే తొక్కిసలాట జరిగింది. ఫలితంగా ఓ భర్త తన భార్యను కోల్పోవాల్సి వచ్చింది. తన కుమారుడిని కాపాడుకునేందుకు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఇంతకంటే దారుణం ఏముంటుందని" రేవంత్ వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి కి సహజంగానే దూకుడు ఉంటుంది. ఆ దూకుడు వల్లే ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. నాటి అధికార భారత రాష్ట్ర సమితిని ఎక్కడికక్కడ ఎండగట్టారు. 2018 ఎన్నికల్లో కొడంగల్ అసెంబ్లీ స్థానంలో ఆయనను కావాలని ఓడించినప్పటికీ.. మల్కాజ్ గిరి స్థానం నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత పిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీలో జవ సత్వాలు నింపారు. ఏకంగా అధికారంలోకి తీసుకొచ్చారు.. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి.. ఏడాది పాటు తన పరిపాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి తన దూకుడు తగ్గించుకోవడం లేదు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పటికీ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ నేతలకు సవాల్, చర్చకు సిద్ధమా



-మొదటిపేజీ తరువాయి

సంబంధించి ఇప్పటివరకూ రూ.66,722 కోట్లు బ్యాంకులకు చెల్లించినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. మీరూ అప్పులు చేస్తున్నామని బీఆర్ఎస్ నేతలు మమ్మల్ని అంటున్నారు, వాళ్లు దోచుకోటానికి అప్పులు చేస్తే తాము ప్రజల కష్టాలు తీర్చేందుకు అప్పులు చేస్తున్నామని ఆయన చెప్పారు. పదేళ్లపాటు దోచుకున్న బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు తమ ప్రభుత్వంపై నేడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లను పట్టించుకోలేదు కాబట్టే నేడు అవి దయనీయ పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని భట్టి మండిపడ్డారు.

**అది కాకుండా రూ.30 వేల కోట్లు..**

రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క మాటనూ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని డిప్యూటీ సీఎం చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రైతులు ధాన్యం పండించారని వాటిని కొనుగోలు చేస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఒక పక్క బీఆర్ఎస్ చేసిన అప్పులు కడుతూనే మరో పక్క రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ నేతలు రైతు బీమా పదేళ్లపాటు కట్టకుండా వదిలేశారని, తాము ప్రతి ఒక్క రైతుకూ బీమా కట్టినట్లు చెప్పుకొచ్చారు. రైతు రుణమాఫీ కాకుండా రూ.30 వేల కోట్లు ఇప్పటికి వరకూ ఖర్చు చేసినట్లు భట్టి వెల్లడించారు.

**విద్యుత్ బిల్లులు చెల్లించలేదు..!**

రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ కోసం ప్రతి నెలా రూ.11,270 కోట్ల బిల్లులు కడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యుత్ బిల్లులు కట్టకుండా వదిలేశారని, నిబద్ధత కమిట్మెంట్‌తో తాము పని చేస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. డిసెంబర్ 28న భూమిలేని నిరుపేదలకు రూ.12 వేలు అందజేయబోతున్నట్లు భట్టి వెల్లడించారు. వారిలా గాలి మాటలు మాట్లాడి ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు తాము మాట్లాడమని అన్నారు. వారు తమ సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాసినంత మాత్రానా ప్రజలు నమ్మరని ఆయన చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల కింద ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు ఇవ్వబోతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు.

## ఆమెరికాకు మాజీ సీఎం కేసీఆర్ !



హైదరాబాద్, డిసెంబర్ 15: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అమెరికా పర్యటనకు తొలిసారి వెళ్లనున్నారు. ఉద్యమ సమయంలోనే కాదు.. పదేళ్ల పాటు ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఏ రోజు ఆయన యూఎస్ వెళ్లిన దాఖలాలు లేవు. దీంతో కేసీఆర్ యూఎస్ పర్యటన ఆసక్తి రేపుతోంది. ఆయన విదేశీ పర్యటనపై పార్టీ కేడర్‌లో సైతం జోరుగా చర్చ జరుగుతోంది. కానీ ఇంకా ఆయన ఎప్పుడు వెళ్లేది ఇంకా ఖరారు కాలేదని సమాచారం. అటు కేసీఆర్ బంధువులు, కేటీఆర్ ఫ్యామిలీ నుంచి కానీ కేసీఆర్ పర్యటనను ఇంకా ధృవీకరించలేదు. కానీ పార్టీ వర్గాల్లో మాత్రం భారీ చర్చ జరుగుతోంది. అమెరికాలోనే ఆయన దాదాపు రెండు నెలల పాటు ఉంటారనే ప్రచారం పెద్ద పెట్టున సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైంది. దీంతో నాటి నుంచి కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు. ఇంకా చెప్పాలంటే.. పార్టీ కార్యక్రమాల్లోనే కాదు.. ప్రజా సమస్యలపై సైతం ఆయన స్పందించిన దాఖలాలు అయితే లేవన్నది రాష్ట్ర ప్రజల ఉవాచ. అయితే ప్రజా సమస్యలపై అయితేనేమీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం అయితేనేమీ కేవలం మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులే చేస్తున్నారు. మరోవైపు కేసీఆర్.. ఫామ్ హౌస్ నుంచే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నట్లు ఓ చర్చ సైతం సాగుతోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి కేసీఆర్ ప్రజల్లోకి వస్తారంటూ పార్టీలో అంతర్గతంగా ఓ ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ కేసీఆర్.. యూఎస్‌కు ప్రయాణం అవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి ఆయన యూఎస్ వెళ్లితే.. రెండు నెలలు ఉంటారని తెలుస్తుంది. మరి ఆయన ఎప్పుడు వెళ్తారనేది మాత్రం ఫిక్స్ కాలేదు. ఇంకోవైపు కేటీఆర్ కుమారుడు హిమాన్ష్ యూఎస్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనవడితో కొన్ని రోజులు గడిపేందుకు కేసీఆర్ నిర్ణయించారని.. అందుకోసం యూఎస్‌కు ప్రయాణం కడుతున్నారని ఓ చర్చ సైతం సాగుతోంది. ఇక కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. హిమాన్ష్ విరాళాలు సేకరించి.. గచ్చిబౌలిలోని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా హిమాన్ష్ పై అభినందనలు వెల్లువెత్తిన విషయం విధితమే.

## సంక్రాంతికి పక్కా?

-మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్‌ను చంపేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. మరోవైపు మంత్రి పదవి ఆశిస్తున్న పలువురు హస్తిన బాట పట్టారు. సామాజిక సమీకరణలకు కేబినెట్‌ల్‌లో ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.కేబినెట్ బెర్తుల భర్తీలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి కూడా కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆమె కూడా కొందరి పేర్లు సిఫారసు చేశారని సమాచారం. సీనియరుల, సీఎం, ఇన్‌చార్జి తమ తమ పేర్లతో ఢిల్లీ చేరుకున్నారు. ఇప్పుడు ఎవరి జాబితాకు హైకమాండ్ ఆమోదం తెలుపుతుందన్న టెన్షన్ నెలకొంది.మరోవైపు కేబినెట్ విస్తరణకు నల్గొండ నేతలు అడ్డు పడుతున్నట్లు తెలిసింది. నల్గొండ జిల్లా నుంచి ప్రస్తుత ఏబినెట్‌లో ఒకే సామాజికవర్గం నేతలు ఉన్నారు. కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రులుగా ఉన్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కూడా ప్రయత్నం చేస్తున్నారు. ఈనేపథ్యంలో కేబినెట్ విస్తరణను ప్రభావితం చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు కూడా కారణం. ఈ నేపథ్యంలో అధిష్టానం కూడా ఈ విషయంపై దృష్టిసారించింది. మరోవైపు తాజా విస్తరణలో హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు ప్రాధాన్యం దక్కే అవకాశం ఉంది.

## పర్యావరణహితంలో సింగరేణికి మరో ప్రతిష్టాత్మక అవార్డు

**సింగరేణి :** పర్యావరణహిత, సుస్థిర మైనింగ్ తో పాటు సంప్రదాయేతర విద్యుత్ రంగంలో విశేషమైన సేవలు అందిస్తున్నందుకు సింగరేణికి జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక ఎనర్షియా ఫౌండేష న్ అవార్డు దక్కింది. భారత దేశం, దక్షిణాసియాలో సుస్థిర ఇంధన, పునరుద్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సంస్థలను ఎనర్షియా ఫౌండేషన్ ప్రతీ ఏడాది పురస్కారాలను అందజేస్తుంది. ఈ ఏడాది ' ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టేనబుల్ కోల్ మైనింగ్ ఆపరేటర్ విత్ రెన్యూవబుల్ ఎనర్జీ అడాప్షన్' కేటగిరీలో సింగరేణిని అత్యుత్తమ సంస్థగా ఎంపిక చేసినందుకు గాను సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్ బలరామ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 20న విశాఖపట్నంలో అవార్డుల ప్రదానం జరుగనుందని అవార్డు కమిటీ జ్యూరీ కన్వీనర్ ఆర్.త్యాగరాజన్ అయ్యర్ పేర్కొన్నారు. ఎనర్షియా వారు ప్రకటించిన జాతీయ స్థాయి అవార్డు సింగరేణి సంస్థ చేపడుతున్న పర్యావరణహిత చర్యలకు గుర్తింపు వంటిదని సీఎండీ ఎన్. బలరామ్ అన్నారు. సింగరేణి సంస్థ ఈ స్ఫూర్తితో తన పర్యావరణ చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకు పోతుందని తెలిపారు.

## సంపాదకీయం

# మళ్లీ ఎన్నికలు తప్పవా

దేశంలో రాజకీయ వ్యవస్థ అన్నింటికి ఆటంకంగా మారుతోంది. ఒకప్పుడు చాలా దేశాలకన్నా ముందు ఉన్న మన దేశం.. ఇప్పుడు మాత్రం వెనుకబడింది. దీనికి కారణం రాజకీయాలు.. తరచూ ఎన్నికలు జరగడమే. ఒప్పుడు వెనుకబడిన చైనా.. ఒకే పార్టీ అధికారంలో ఉండడంతో అభివృద్ధిలో దూసుకుపోతోంది. దీంతో మన దేశ అభివృద్ధికి ఆటంకం రాజకీయాలే అని చాలా మంది భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ కూడా దీనినే నమ్ముతున్నారు. ఈ క్రమంలోనే వన్ నేషన్, వన్ ఎలక్షన్‌ను తెరపైకి తెచ్చారు"వన్ నేషన్ వన్ ఎలక్షన్" అమలు కోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కనీసం ఆరు బిల్లులు పాస్ చేయాల్సి ఉంటుందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అయితే దానికి ప్రభుత్వానికి పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం ఉంటుంది.పార్లమెంటు ఉభయ సభల్లో ఎన్‌డీఏకు సాధారణ మెజారిటీ ఉన్నప్పటికీ, ఏ సభలోనూ మూడింట రెండొంతుల మెజారిటీ సాధించడం చాలా కష్టతరమైన పనే చెప్పాలి. జమిలి ఎన్నికలకు సంబంధించి గతంలో కోవింద్ కమిటీ సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతోన్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కేంద్రం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీని కోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు సమాయత్తం అవుతోంది. మొత్తం 2 దశల్లో ఎన్నికలు జరగనుండగా.. తొలి దశలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు.. అవి పూర్తైన 100 రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీని కోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితా ఉపయోగించనున్నారు.జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ.. దీనిపై ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లుకు సిఫార్సు చేయాలని సర్కారు యోచిస్తున్నట్లు సమాచారం. దీని ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతోనూ సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశం కల్పించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంట్ నుంచి పంచాయతీ వరకూ అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో రూపొందించిన నివేదికను భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. అనంతరం కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులకు కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబరులోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాజా పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టాలని భావిస్తోన్న ప్రభుత్వం.. తాజాగా కేంద్ర కేబినెట్‌లో ఆమోద ముద్ర వేసింది.దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల ప్రతిపాదనలను 30కి పైగా పార్టీలు సమర్థించగా.. కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. అయితే, ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంటోంది. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతివ్వడం లేదని, ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని వాదిస్తోంది. ఇక ఎన్నికల వ్యవయం పెరుగుతుండడంతో నేతలు అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారు. అడ్డదారులు తొక్కుతున్నారు. ఎన్నికల కోసమే డబ్బులు పోగుచేసుకుంటున్నారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు ఎన్నికయ్యే నేతల్లో చాలా మంది ఇప్పుడు సంపాదనే లక్ష్యంగా పోటీ పాలన సాగిస్తున్నారు. దీంతో రాజకీయాలు కాస్ట్‌లీ అయిపోయాయి. దీంతో నేతలు అవినీతి సొమ్మునే ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారు. 2024 పార్లమెంటు ఎన్నికలు ముగిసిన ఆరు నెలల్లోనే ఐదు రాష్ట్రా?టల్లో ఎన్నికలు జరిగాయి. మరో రెండు నెలల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆ తర్వాత బిహార్, ఆ తర్వాత మరో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ పరిస్థితి మార్చాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే వన్ నేషన్, వన్ ఎలక్షన్ నిర్వహించాలని నిర్ణయించింది. ఇందుకు ప్రత్యేక కమిటీ వేసి నివేదిక కోరింది. కమిషన్ అన్ని పార్టీలతో చర్చించి నివేదిక అందించింది. తాజాగా వన్ నేషన్, వన్ ఎలక్షన్‌కు కేబినెట్ ఆమోదం లభించింది. ఇక పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయడమే తరువాయి.దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి రాజ్యాంగం సవరించాల్సి ఉంటుంది. సుమారు 18 సవరణలు అవసరమని కమిషన్ సూచించింది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు జమిలీ ఎన్నికలే జరిగేవి. కానీ ప్రభుత్వాలు కూలిపోవడం, రాజకీయ అనిశ్చితితో ముందస్తు ఎన్నికలకు వెళ్లడం, ప్రభుత్వాలు రద్దు చేయడం వంటివి జరుగుతున్నాయి. దీంతో ఏ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయో తెలియడం లేదు. ఫలితంగా దీనిని సరిచేయాలంటే 18 రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. ముందు కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాల పరిమితిని తగ్గించాలి.రాజ్యసభలోని 245 సీట్లలో ఎన్డీఏకు 112, ప్రతిపక్ష పార్టీలకు 85 ఉన్నాయి. మూడింట రెండొంతుల మెజారిటీకి ప్రభుత్వానికి కనీసం 164 ఓట్లు అవసరం.లోక్‌సభలో కూడా 545 సీట్లకు గాను ఎన్‌డీఏకు 292 సీట్లు ఉన్నాయి. మూడింట రెండు వంతుల మెజారిటీ మార్క్ 364 వద్ద ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల విధానం వల్ల సమయం, డబ్బు, శ్రమ వృథా అవుతోందని ప్రభుత్వం కొంతకాలంగా ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించాలని ఎన్డీఏ సర్కార్ కంకణం కట్టుకుంది. అంటే.. జమిలి ఎన్నికల పట్ల వైసీపీ సానుకూలంగా ఉన్నట్టు స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో.. జగన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే పనిలో పడ్డారు. అటు కేడర్ కూడా గతంలో పోలిస్తే.. కాస్త యాక్టివ్ అయ్యింది. జమిలి ఎన్నికలు జరిగితే తప్పకుండా మేలు జరుగుతుందని వైసీపీ భావిస్తోంది.ఇక టీడీపీ విషయానికొస్తే.. జమిలిపై ఇప్పటివరకు ఆ పార్టీ స్పందించలేదు. అదే సమయంలో.. జమిలి వస్తే ఎంతోకొంత నష్టం జరగొచ్చని ఆ పార్టీ నేతలు భావిస్తున్నట్టు సమాచారం. 2024 ఎన్నికల సమయంలో ఉన్న ఊపు, వైసీపీపై కోపం.. జమిలి ఎన్నికలు జరిగే నాటికి ఉంటుందా అనే చర్చ టీడీపీ వర్గాల్లో జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ బీజేపీ అనుకున్నట్టు జరిగితే.. 2027 మార్చి తర్వాత ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. అప్పటికీ పరిస్థితి ఇలానే ఉంటుందా అని టీడీపీ నేతలు చర్చించుకుంటున్నారు. జమిలి ఎన్నికలకు దేశంలోని 32 పార్టీలు అనుకూలంగా ఉన్నాయి. 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఎదుట 47 పార్టీలు వాదనలు వినిపించాయి. ఇండియా కూటమిలోని పలు పార్టీలు జమిలిని వ్యతిరేకిస్తున్నాయి. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతోపాటే స్థానిక ఎన్నికలనూ నిర్వహించాలని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. ఇందుకోసం రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టాలని సూచించింది.అయితే స్థానిక ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి కేంద్రం పక్కనబెట్టింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై తీసుకొచ్చిన బిల్లులకు ఆమోదం తెలిపింది. దీనికి 50 శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలనూ వాటితో కలిపి నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణ, 50 శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సి ఉంటుందని అంటున్నారు.కొన్నిసార్లు అనేక దశల్లో జరిగే రాష్ట్ర ఎన్నికలను నిర్వహించడంలో పోల్ కమిషన్ ఎదుర్కొంటున్న లాజిస్టికల్ సవాలును ఎత్తి చూపుతూ ప్రతిపక్షం ఈ ఆలోచనను సరికాదని విమర్శిస్తుంది. ఆలోచన బాగుంది కానీ ఆచరణ కూడా బాగుండాలి. అనిశ్చితి ఉంటే ఏం చేయాలి, ప్రభుత్వాలు మధ్యలో కూలితే ఏమమువుతంది అన్నది కూడా స్పష్టత ఇవ్వాలి. సంకీర్ణాలు వస్తే పరిస్థితి ఏంటి అన్నది కూడా తెలియాలి. ఇందుకు జనంలో అవగాహన రావాలి. వీటిపైనే వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ విధానం సక్సెస్ అవుతుందా లేదా అన్నది ఆధారపడి ఉంటుంది.

# అస్తిత్వ అవస్థల్లో ఆదివాసీలు



తెలంగాణలో, రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ భూభాగం 17,352 చదరపు కి.మీ. ఉంది. అందులో కోయ, గోండు, కొలాం, పర్ధాన్, తోటి, ఆంధ్, నాయక పోడ్, చెంచు, మన్నేవార్, కొలవార్ లాంటి ఆదిమ తెగలు దట్టమైన అడవులలో, గోదావరి, కృష్ణ నదీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటున్నాయి. అందులో సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)లు ఉట్నూరు (అదిలాబాద్) ఏటూరు నాగారం (ములుగు) భద్రాచలం (భద్రాద్రి కొత్తగూడెం) మన్ననూరు (నాగర్ కర్నూల్)లలో ఆదివాసుల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాయి. ఇవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కలయికలో గిరిజన అభివృద్ధి కోసం 1976లో దేబర్ కమిషన్ సూచించిన విధంగా ఏర్పడిన సంస్థలు. వీటికి స్వయంప్రతిపత్తి అధికారాలు, ప్రత్యేక నిధులు, విధి విధానాలతో ఈ భూభాగంలో జీఓ 57 ప్రకారం సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అమలులో ఉంటుంది. ప్రభుత్వ జనరల్ చట్టాలు జీవోలు ఈ ప్రాంతంలో చెల్లవు. ఈ షెడ్యూల్ ప్రాంతపు భూభాగం ప్రత్యేకంగా పరిపాలించాల్సిన ప్రాంతమే కానీ ఆ పరిస్థితులు లేవు. ఆదివాసీలకు ఐటీడీఏ ద్వారా అందించాల్సిన పరిపాలన చిన్న జిల్లాల ఏర్పాటుతో కలెక్టర్ పరిధిలోకి వెళ్లిపోయింది. ఐటీడీఏల ప్రాంతాలు 6 జిల్లాలుగా విడిపోయి గిరిజన అభివృద్ధికి ఏమైనా చేయాలి అంటే ఆరు జిల్లా కలెక్టర్ల అనుమతి అవసరం అయి, ఏజెన్సీ ప్రాంతం స్వరూపం పరిపాలనాపరంగా మారిపోయింది. ఈ పరిస్థితి రావద్దు అని గతంలో జిల్లాల పునర్విభజన ????సందర్భంలో ఆదివాసీ ప్రాంతాలకు ప్రత్యేక జిల్లాలు అడిగినా కానీ రాజకీయ కుట్రలతో ఆదివాసీ భూభాగాలను కుక్కలు చింపిన ఇస్తరి చేశారు. గోండులు 6 జిల్లాలుగా, కోయలను 8 జిల్లాలుగా విభజన చేసారు. ఇక్కడి అధికారులు ఐటీడీఏ పరిధిలో కాకుండా కలెక్టర్ పాలనలో ఏజెన్సీ చట్టాలను పూర్తిగా ఉపేక్షిస్తున్నారు. నాడు 32 సెక్టార్లతో కళకళలాడిన ఐటీడీఏ నేడు బోసిపోయింది. ఒకనాడు 100 కోట్ల బడ్జెట్ ఉండేది, నేడు ఐదు కోట్లకు దిక్కులేనిస్థితి. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం పరిపాలన, న్యాయవ్యవస్థ అంతా కూడా ప్రాజెక్టు అధికారి కంట్రోల్లో పనిచేయాలి కానీ, ఆ పరిస్థితి లేదు. షెడ్యూల్ 5(1) ప్రకారం ఈ ప్రాంత ఉద్యోగాలన్నీ రాజ్యాంగంలో ఆర్టికల్ 342 అనుసరించి 1950 కన్నా ముందు షెడ్యూల్ ప్రాంతంలో స్థిరనివాసం కలిగిన తెగలకి ఇవ్వాలి. దీని ఆధారంగా 29 శాఖలకు 29 రకాల జీఓలను చేస్తూ 155 రకాల ఉద్యోగాలను ఈ ప్రాంతంలో షెడ్యూల్ ట్రైబ్‌కు రిజర్వ్ అయ్యాయి. షెడ్యూల్ ప్రాంతంలో ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వేసి, ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నిర్వహించాలి, ఉద్యోగస్తుల బదిలీలు, ప్రమోషన్లు ఇక్కడే చేయాలి, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా విద్య సంరక్షణ చేయాలి. తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే విధానం కొనసాగింది. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కి రాష్ట్రవ్యాప్తంగా నోటిఫికేషన్ అప్పజెప్పడం, స్వయం ప్రతిపత్తి కలిగిన ఇంకా కొన్ని శాఖలకు అప్పచెప్పటం మూలంగా ఆ సంస్థలు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న షెడ్యూల్ ప్రాంత జీఓలను పరిగణనలోకి తీసుకోవటం లేదు. కొత్తగా వచ్చిన జోనల్ విధానంలో జీఓ 317 ప్రకారం ప్రతిశాఖ ఏజెన్సీ ప్రాంత జీవోలను పరిగణలోకి తీసుకోకుండా జనరల్ నోటిఫికేషన్ ఇవ్వడంతో షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలకు రావాల్సిన ఉద్యోగాలన్నీ మైదాన ప్రాంత వాసులకి పోతున్నవి. ఆదివాసీ వర్సెస్ లంబాడీ సమస్య ఇంకా అలానే ఉంది. అసంఖ్యాక లంబాడీలు మహారాష్ట్ర (బీసీ), ఛత్తీస్‌గఢ్ (ఎస్సీ), కర్ణాటక(ఎస్సీ), రాజస్థాన్(ఓసీ)ల నుంచి లక్షలాదిగా వలసలు వచ్చి ఆదివాసీల రిజర్వేషన్లను దోచుకుంటున్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, రంగాల్లో వీరి కారణంగా ఆదివాసీలకు అన్యాయం జరుగుతోంది. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది. కానీ, వర్గీకరణకు ఆదివాసీలు సుముఖంగా లేరు. ముందుగా లంబాడి అక్రమవలసలని నిర్ధారణ చేయటం కోసం ఒక కమిషన్ నియమించి, వాస్తవాలను తేల్చాలి. నల్లమలలో చెంచులది దీనగాథ. చెంచులకు ఇల్లు లేని, గ్రామాలకు హోదా లేని పరిస్థితి. సరైన రోడ్లు, వైద్యం, విద్య, కరెంటు లేవు. చెంచు పెంటలకు ప్రత్యేక గ్రామ గుర్తింపు లేదు. ఆదివాసీ ప్రాంతాలనుంచి గోదావరి నీటి దోపిడీ యథేచ్ఛగా సాగిపోతోంది. దేవాదుల, తుపాకుల బ్యారేజిల నుండి మైదాన ప్రాంతాల్లోని పదమూడున్నర లక్షల ఎకరాలకు నీరు తరలించుకుపోయారు కానీ గోదావరి ఒడ్డున ఉన్న ఆదివాసీలకు చుక్క తాగునీరు లేదు, ఎకరం పంటకు సాగునీరు లేదు. ఆదివాసీలు నేటికీ వర్షాధార పంటలపైనే ఆధారపడి జీవించాల్సి వస్తున్నది. ఐటీడీఏల నిర్వీర్యం, ఆదివాసీ భూభాగాలను ముక్కలు చేసి చిన్న జిల్లాలను సృష్టించడం, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల దోపిడీ, ప్రకృతి వనరుల పరాయీకరణ, ఆదివాసీల స్వయం పరిపాలన సమస్య ఇత్యాది అంశాలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి, ఐటీడీఏ ద్వారానే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలు భర్తీ కావాలి. ఐటీడీఏలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలి. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ జీవో 57 అమలు చేయాలి. ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాలి. 1949 ఎల్విన్ కమిషన్ నుండి, రాజ్యాంగం అమలు మొదలుకొని, 2014 వరకు కూడా ఐదవ షెడ్యూల్, 1/70, %ూు=%, పీసా చట్టం, ఐటీడీఏల ఏర్పాటు వంటివి అన్నీ చేసింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలే. గతాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటి ప్రభుత్వమూ ఆదివాసీల పక్షాన నిలవాలి.

# తెగలూ పగలూ తెగని మణిపూర్ సమస్య!

ఏదో ఒక తత్వంలేని రాజకీయమే లేదు. అది సంకుచితమైతే చాలా ఇబ్బంది. ఇక అది మతం, తెగ చుట్టూ తిరిగేదైతే మరింత ఇబ్బంది. ఆ ఇబ్బంది తెచ్చే అనర్థం ఇంతనీ చెప్పలేం. మణిపూర్ హింసాకాండను ఈ కోణం నుంచి చూస్తేనే అర్థం చేసుకోగలం. మతం, ప్రాంతం, తెగ పునాదిగా రాజకీయాలను నడపటం నిప్పుతో చెలగాటమనటానికి దశాబ్దాలుగా రగులుతున్న అక్కడి వైషమ్యాలే నిదర్శనం.

మతం, ప్రాంతం, తెగ, భాషలనేవి ప్రజల అస్తిత్వాలే. కాదనలేం. ఇవి కొనసాగాలని కోరుకోటాన్ని తప్పుపట్టలేం! అస్తిత్వాల రక్షణ పోరాటాల్లో సందర్భాన్ని బట్టి ఏదో ఒక పక్షం వైపున న్యాయమూ ఉండొచ్చు. దాన్నీ కాదనలేం. ఆ సహేతుకతనూ విస్మరించలేం. కానీ విశాల ఆధునిక దృక్పథాన్ని విస్మరించి అస్తిత్వాలనే పట్టుకుని వేలాడితే రాజకీయాలూ సంకుచితమవుతాయి. అస్తిత్వ అనుకూల వాదనల్లో ద్వేషంపాళ్లు పెరగటమూ అందుకే జరుగుతోంది. ప్రజాస్వామిక ప్రవర్తన పడిపోవటమూ కనిపిస్తోంది. మణిపూర్‌లో మూడు ప్రధాన జన సమూహాలైన మెయిటీలు, కుకీలు, నాగాలు సంకుచిత అస్తిత్వ రాజకీయాలపై ఆధారపడి సంఘర్షించినప్పుడల్లా హింస పెట్రేగింది. ఏదో ఒక సమూహానికి అపరిమిత అధికారం తోడైతే పరిస్థితి మరింత విషమిస్తుంది. మెయిటీలు మణిపూర్‌లో అధిక సంఖ్యాకులు. జనాభాలో 53 శాతం వారే. వారు అనుసరించేది వైష్ణవ హిందూమతం. సారవంతమైన మైదాన భూములపై వారిదే ఆధిపత్యం. వ్యాపారాలు, పరిశ్రమలు, సేవలు, ఉద్యోగాలు, భవన నిర్మాణం, ప్రసారసాధనాలు... ఇవీ అవీ అని కాదు... ఆధునిక ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని రంగాల్లోనూ మెయిటీలదే పైచేయి. రాజకీయాల్లో వారికి తిరుగులేదు. రాజకీయ పదవుల్లో కుకీలు, నాగాలు వారి దరిదాపులకు రాలేరు. దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఒకే కులం వారు ఉండి.. ఆర్థికరంగంపై ఆధిపత్యాన్ని నెలకొల్పుకుని, మతపరంగా సంఘటిత శక్తిగా వ్యవహరిస్తూ, నిరంతరం సాంస్కృతికంగా తమని తాము ఉన్నతులుగా భావించుకుంటూ, రాజకీయ బలం చేజారకుండా పావులు కదుపుతుంటే ఎటువంటి పరిస్థితి తలెత్తుతుంది! దాన్ని మనం కలలో కూడా ఊహించలేం! కులవ్యవస్థను ఎంతగా తిట్టుకున్నా ఏ రాష్ట్రంలోనూ, ఏ ప్రాంతంలోనూ ఒక కులానికి 50 శాతం సంఖ్యా బలాన్ని అది కల్పించలేదు. 20శాతం ఓట్లున్న కులాలు ఒకటి రెండుంటేనే గొప్ప! ఒకవేళ ఉన్నా వాటి బలం ఒకచోట గాక అక్కడక్కడా చెల్లాచెదురై ఉంటుంది. ఏ కులానికి సంఖ్యాపరమైన ఆధిపత్యాన్ని ఇవ్వని ఈ వ్యవస్థే మన ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా కొందరు పాశ్చాత్య మేధావులు భావించారు. ఏ రకంగా చూసినా ఒక కులానికి 20 శాతం ఆధిపత్యం ఎక్కడా ఉన్నట్లు కనిపించదు. కానీ కుకీలు, నాగాలు మాత్రం మణిపూర్‌లో 50 శాతం పైగా ఆధిపత్యాన్ని చూస్తున్నామని భావిస్తున్నారు. అంతటి ఆధిపత్యం ఉన్న వాళ్లు వినయం ప్రదర్శిస్తూ వివేక దృష్టితో అభివృద్ధి ఫలాలు సమాజంలో ఇతర వర్గాలకు కొంతైనా చేరే ఏర్పాట్లను చేస్తే పరిస్థితి వేరేలా ఉంటుంది. మణిపూర్‌లో అది జరుగుతోందని చెప్పలేం. బలమైన వర్గాలు ఆధిపత్య ప్రదర్శనలు చేసినా చేయకపోయినా... మితిమీరిన అసమానతలు వైషమ్య భావనలను పెంచుతాయి. చట్టబద్ధ పద్ధతుల్లోనే పైకి వచ్చామన్న భావన పైవర్గాలకు ఉండొచ్చు. పోటీ ప్రపంచంలో ప్రతిభతో నెగ్గామనే సిద్ధాంత ఊతమూ ఉండొచ్చు. అసమానతలు ఎంత పురాతనమైనవో వాటిని ప్రశ్నించే చరిత్రా అంతే పురాతనమైంది. తెగల అస్తిత్వంతో మమేకమయ్యే భావన బలంగా ఉన్నచోట తేలికగా సంఘటితమయ్యే అనుకూలతా ఉంటుంది. అట్లా ఉన్నచోట సంపదలో సముచిత వాటాలను ఆయుధబలంతో పొందాలన్న ప్రయత్నాలూ ఎక్కువగా ఉంటాయి. మణిపూర్‌లో నిరంతరం కాకపోయినా చాలా సందర్భాల్లో జరుగుతున్న చరిత్ర అదే!

మణిపూర్ మారణహోమాలను తరచి చూస్తే కనిపించేది ఈ దృశ్యమే. మెయిటీలు అక్కడి జనాభాలో 53 శాతం ఉన్నా వారు ప్రధానంగా ఉండేది ఇంఫాల్ (6 జిల్లాలు) లోయలోనే. దీని విస్తీర్ణం 10 శాతం మాత్రమే. మిగతా 90 శాతం (10 జిల్లాలు) కొండ ప్రాంతాలే. కుకీలు(16శాతం), నాగాల (20 శాతం) నివాసం అక్కడే. ముస్లింలు 8.4 ఉంటారు. కుకీలు, నాగాలు ప్రధాన తెగలైనా వీటిల్లో చేరే అన్ని తెగలను లెక్కిస్తే మొత్తం 33కు పైనే ఉంటాయి. ఇక పోరాట మార్గం పట్టిన మిలిటెంట్ గ్రూపులు 30కు పైగా ఉన్నాయి. అంటే సగటున ఒక లక్షకు ఒక మిలిటెంట్ గ్రూప్ ఉన్నట్లు! మొత్తం జనాభానే 32 లక్షలకు కాస్త అటుఇటుగా ఉంటుంది. ప్రతి మిలిటెంటు గ్రూపూ ఏదో ఒక ప్రధాన తెగ, ఉపతెగ అస్తిత్వాల రక్షణకు పోరాడేవిగా ప్రకటించుకున్నాయి. మెయిటీ, కుకీ, నాగాలుగా వర్గీకరించి ప్రజలను పిలవటం ఇప్పుడు సాధారణమైనా ఒకప్పుడు పలు తెగలను విడివిడిగానే పిలిచేవారు. బ్రిటిష పాలకులు తమ పాలనా సౌలభ్యం కోసం సన్నిహితంగా ఉన్న తెగలను కలిపేసి పెద్ద సమూహాలుగా వర్గీకరించారు. నాగాలు, కుకీల జాబితాలో చాలా తెగలను అలాగే కలిపేశారు. వైష్ణవాన్ని అనుసరించే తెగలను మెయిటీలుగా వర్గీకరించారు. ఏకీకరణ బాగా జరిగి మెయిటీల్లో ఐక్యత బాలా బలపడింది. కులాలను కృత్రిమంగా వర్గీకరించి వందల ఏళ్ల నుంచి అవి స్థిరంగా ఉన్నట్లుగా ఎలా నమ్మేటట్లు చేయగలిగారో ఈశాన్య భారత తెగల విషయంలోనూ అలాగే చేశారు. జనాభా లెక్కలతో కులాలకు కొత్త బలాన్ని బ్రిటిషు పాలకులు కలగచేశారన్న వాదనా ఉంది. ఎన్నికల రాజకీయాలు కులాల అస్తిత్వాలను ఇంకా గట్టిపరచాయి. మిలిటెంట్ గ్రూపుల్లో కుకీ, నాగాలతో పాటు మెయిటీలు కూడా ఉన్నారు. ఒక దశలో కుకీల్లో 22 మిలిటెంట్ గ్రూపులు ఉంటే మెయిటీల్లో 10, నాగాల్లో 2 ఉండేవి. ఈ మిలిటెంట్ గ్రూప్‌ల్లో ఇప్పటికీ కొన్ని కొనసాగుతున్నాయి.

కమ్యూనిస్టు భావజాలంతో ప్రేరణ పొందినవి కూడా వీటిల్లో ఉన్నాయి. లెనిన్ ప్రతిపాదించిన జాతుల స్వయంనిర్ణయాధికార సిద్ధాంతం అందుకు కారణం. మణిపూర్ తెగల సంఘర్షణకు చాలా చరిత్ర ఉంది. దాని వెనుక భూముల కోసం ఆరాటాలూ ఉన్నాయి. ప్రాంతాలపై ఆధిపత్యాల కోసం పెనుగులాటలూ ఉన్నాయి. ఉద్యోగాల్లో విద్యా సీట్లల్లో వాటాలు కాపాడుకోవాలన్న వ్యూహాలూ ఉన్నాయి. కిందటి ఏడాది మే నెల నుంచి మెయిటీలు%-%కుకీల మధ్య మొదలైన హింసకు రిజర్వేషన్ల వ్యవహారంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశమే ప్రధాన కారణమైంది. మెయిటీలు తమను ఎస్టీల్లో చేర్చాలని 40 ఏళ్ల నుంచి డిమాండు చేస్తున్నారు. ఆ మేరకు కేంద్రానికి సిఫార్సుచేస్తూ నివేదికను పంపాలని రాష్ట్రాన్ని ఆదేశించాలని మెయిటీలు పిటీషను వేశారు. హైకోర్టు ఆ మేరకు ఆదేశాలు ఇవ్వటంతో కుకీలు, నాగాలు భగ్గుమన్నారు. కొండ ప్రాంతాల్లో గిరిజనేతరులు భూములు కొనటంపై నిషేధం ఉంది. 10 శాతం భూభాగంలో 50 శాతానికి పైగా జనాభా సర్దుకోవటం కష్టమనే వాదనను మెయిటీలు ఎప్పటి నుంచో చేస్తున్నారు. ఒకప్పుడు తామూ ఎస్టీలుగానే ఉన్నామనీ దాన్ని పునరుద్ధరణను మాత్రమే కోరుతున్నామని మెయిటీలు చేస్తున్న వాదనను అంగీకరిస్తే మణిపూర్ సామాజిక స్వరూపమే మారిపోతుంది. మెయిటీలకు కొండ ప్రాంతాల్లో భూములను కొనుగోలు చేసే అవకాశం లభిస్తుంది. ఇక మెయిటీలను 1995లోనే ఓబీసీలుగా గుర్తించారు. రెండు ఉపతెగలను కూడా 1956లోనే ఎస్సీల జాబితాలో చేర్చారు. హైకోర్టు తీర్పు వ్యతిరేక ఆందోళనల్లో హింస తలెత్తటానికి కుకీల్లో, నాగాల్లో ఎప్పటి నుంచో మెయిటీలకు వ్యతిరేకంగా గూడు కట్టుకున్న ఆగ్రహమే ప్రధాన కారణం. తమ ప్రాబల్యం ఉన్న ప్రాంతాలతో ప్రత్యేక రాష్ట్రం చేయాలన్న డిమాండును కుకీలు ఎప్పటి నుంచో చేస్తూనే ఉన్నారు. కనీసం ప్రత్యేక పాలనా ప్రాంతాన్నైనా ఏర్పాటుచేసి స్వయంప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండుతోనూ ఆందోళనలు చేశారు. బీరెన్‌సింగ్ ముఖ్యమంత్రి (2017) అయిన నాటి నుంచి నల్లమందు తయారీలో ఉపయోగించే గసగసాల సాగుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున చేపట్టిన చర్యలు కూడా వివాదమయ్యాయి. కుకీలతో సోదర సంబంధం ఉన్న మయన్మార్ తెగలు రాష్ట్రంలో చొరబడుతున్నాయని బీరెన్‌సింగ్ ఆరోపించారు. అడవుల్లో సర్వేలు నిర్వహించి ఆక్రమణదారుల్ని భూముల నుంచి తొలగించారు. అన్ని అక్రమ కార్యకలాపాల్లో కుకీల పాత్రే ఎక్కువనే రీతిలో పలుచోట్ల చేసిన వ్యాఖ్యలు మరింత అగ్గిని పుట్టించాయి. బీరెన్ ప్రతి మాటా చేతా తమకు వ్యతిరేకంగా ఉన్నట్లుగా కుకీలు భావించారు. అడవుల్లో కొత్త ప్రాంతాలకు విస్తరించటం తమ సంప్రదాయ హక్కనీ దీనికి గండికొడుతున్నారన్న కోపం కూడా కుకీల్లో నెలకొంది. తెగల పురాతన గాథలు ఆధారంగా ప్రస్తుతం తాము మెజారిటీగా లేని ప్రాంతాలు సైతం కుకీలు తమకే చెందుతాయని వాదిస్తున్నారు. కుకీలకు నాగాలకు ఒకప్పుడు గొడవ ఇక్కడే మొదలైంది. అందుకే కుకీల ప్రతిపాదనలను నాగాలు తీవ్రంగా వ్యతిరేకించారు.

ఇక నాగాలు కుకీ ప్రాంతాలను కూడా కలుపుకొని దక్షిణ నాగాలాండ్ ఏర్పాటు కోసం ఆందోళనలు మొదలుపెట్టారు. రెండు తెగల మధ్య 1990ల్లో మొదలైన హింసకు వందల మందీ చనిపోయారు. వందల గ్రామాలు విధ్వంసమూ అయ్యాయి. వేల ఇళ్లు దగ్ధమూ అయ్యాయి. స్త్రీలపై లెక్కలేనన్ని అత్యాచారాలూ జరిగాయి. నాగాలు కూడా పలు ప్రాంతాలు తమవేనని చెప్పటానికి సంప్రదాయ గాథలపైనే ఆధారపడతారు. కుకీలు, నాగాల ప్రతిపాదన ఏదైనా మెయిటీలు ససేమిరా అంటారు. మొత్తం మీద మణిపూర్ సంఘర్షణలకు భూములపై ఆధిపత్యం, హక్కులే ప్రధాన కారణాలుగా కనపడతాయి. ఆధునిక ఆర్థిక వ్యవస్థ అందించే ఉపాధి అవకాశాలు అంతగా లభించని కుకీలు, నాగాలకు ఉన్న భూములతో పాటు ఊహల్లో ఉన్న భూములను రక్షించుకోవటం అస్తిత్వ సమస్యగా మారిపోయింది. అందుకే ఈశాన్య భారత సంఘర్షణల్లో 50 శాతం మణిపూర్‌లోనే జరిగాయన్న లెక్కలను పూర్తిగా కొట్టేయలేం. ఆందోళన చేస్తున్న వాళ్లని బయటి వాళ్లుగా ముద్రవేయటం సులభం. తెగలకు కుదురు తక్కువ. అనువైన భూముల వైపు అడుగులు వేయటమే వారికి వ్యాపకం. మనం ఘనంగా చెప్పుకొనే అహోం రాజ పాలకులూ వెలుపల నుంచే వచ్చారు. మత, తెగ తత్వాలను తెగేదాకా లాగితే ప్రజాస్వామ్యానికే ప్రమాదం! అధిక సంఖ్యాక మతతత్వమూ దాన్ని రక్షించలేదు. మణిపూర్ నేర్పే పాఠమదే!

# గ్రామ భారతీయ ఆధ్వర్యంలో మూలసంత గోఆధారిత రైతులకు ఘనంగా సన్మానం

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా** :15 డిసెంబర్ 2024 ఆదివారం పావన పౌర్ణమి రోజున మన విశ్వక్సేన గోశాల ప్రాంగణం లో మూలసంతా కార్యక్రమం,ఉమ్మడి పాలమూరు జిల్లాలోని గోవులసంబంధిత పదార్థాలతో ఆర్గానిక్ వ్యవసాయం చేసే రైతులకు ఘనంగా సన్మానించడం జరిగింది.గ్రామ భారతి ఆద్వర్యంలో మూల సంత కార్యక్రమం జరిగిందిఈ కార్యక్రమంలో పౌర్ణమి దిన సందర్భంగా వెంకటేశ్వర కల్యాణం అట్టహాసంగా గోశాల నిర్వాహకులు సౌమిత్రి రామాచార్యులు నిర్వహించారు.గో సేవా విభాగము ఉమ్మడి పాలమూరు , గ్రామ భారతి, అంజనీ బాలకృష్ణ ట్రస్ట్ భాగస్వామ్యంతో గోఆధారిత వ్యవసాయం చేస్తున్న రైతులను సన్మానించడం జరిగినది.గో ఆధారిత వ్యవసాయదారుల, గోశాల నిర్వాహకుల సమావేశం లో రైతులు పాల్గొని తమ అనుభవాలను తెలియజేసారు, గ్రామ భారతి మూలం సంత లో సేంద్రియ పంట ఉత్పత్తులైన కూరగాయలు, సరుకులు, చేనేత, హస్తకళలు, పంచగవ్య ఆయుర్వేద మొదలగు ఉత్పత్తులు అమ్ముటకు స్టాల్స్ పెట్టడం జరిగినది. స్టాళ్లను వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణయ్య సందర్శించారు.కార్యక్రమంలో గోసేవ విభాగ్ రామారావు , గ్రామ భారతి సూర్య కళ , వందల మంది ప్రకృతి రైతులు, గోశాల నిర్వాహకులు ,250 మంది ప్రజలు పాల్గొన్నారు.తదుపరిఅందరూ కలిసి సేంద్రియ ఆహార పదాం ్థాలతో చేసిన అన్నప్రసాదం ను స్వీకరిం చారు.కార్యక్రమంలో క్షేత్ర గోసేవ ప్రముఖ్ ఆకుతోట రామారావు ,పాలమూరు విభాగ్ గోసేవ ప్రముఖ్ ముకుందరెడ్డి ,గ్రామభారతి అధ్యక్షులు సూర్యకళ .,అంజనీబాలకృష్ణ ట్రస్ట్ నుండి ఉదయశ్రీ , సలహా దారులు కరుణాకరన్ గౌడ్ ,గ్రామభారతి రాష్ట్ర కమిటి సభ్యులు ఎల్లా భాస్కర్వనపర్తి జిల్లా గ్రామభారతి అధ్యక్షులు బాలస్వామీ ,కార్యదర్శి రవి సాగర్ పాల్గొన్నారు




# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**అగ్నిదారన్యూస్: ఎండపల్లి** : జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,దళిత సంఘాల నాయకులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.కార్యక్రమానికి ముందు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తిమ్మాపూర్ నాయకులు పెద్దఎత్తున ఎమ్మెల్యేకి స్వాగతం పలికి,బోజన సదుపాయం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.తిమ్మాపూర్ గ్రామ దళిత నాయకులఎన్నో ఏళ్ల కలను నెరవేరిచి న అడ్లూరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామ యువకులు ,దళిత కుటుంబాలు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ....రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం చాల సంతోషంగా ఉందని, వారు దేశం కోసం చేసిన సేవలు మరువలేనివని, చేసిన చట్టాల ద్వారానే ప్రభుత్వాలు నడుస్తూ ముందుకు వెళ్లడం రుగుత ంందని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా అంబేద్కర్ రాసిన చట్టం వల్లనే సాధ్యం అయిందని, తీసుకువచ్చిన రిజర్వేషన్ల వల్లనే ధర్మపురికి ఎమ్మెల్యేగా గెలిచే అవకాశం వచ్చిందని, ఈ విగ్రహ ఏర్పాటులో సహకరిం చిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిజేస్తున్నమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘల నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# గ్రూప్-II పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలన



## కమీషనరేట్ 66 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-II పరీక్ష.

## పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్ (144సెక్షన్)అమలు.

## పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు

## : రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,

**అగ్నిధార న్యూస్, (రామగుండం):** టి జి పి ఎస్ సి ఆధ్వర్యంలో డిసెంబర్ 15 ,16 న జరుగుతున్న గ్రూప్ –II పరీక్షల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి పెద్దపల్లి జోన్ పరిధిలోనీ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల పట్టణం లోని ఆర్ బి హచ్ వి స్కూల్, ఎస్ ఆర్ ఆర్జూనియర్ కళాశాల, వేంపల్లి, తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో 66 పరీక్ష కేంద్రాల వద్ద మరియు 15 రూట్స్ లలో 411 మంది సిబ్బంది మరియు అధికారులతో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం మరియు అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు కు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., గ్రూప్ %××% ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ –2 రవీందర్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టిపేట్ సీఐ నరేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హాజీపూర్ ఎస్ ఐ సురేష్ , తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా పూలే అంబేద్కర్ జ్ఞానమాల,



## బిజెపి ఎన్డీఏ వల్ల భారత రాజ్యాంగానికి ప్రమాదం

## కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది

## మాజీ శాసనసభ్యులు

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

## రాజ్యాంగం నీడలోనే అందరికీ రక్షణ,

## హెచ్ఎంఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ కార్యక్రమాలను అభినందించిన చాడ వెంకటరెడ్డి రియాజ్ అహ్మద్

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ బొంకూరి మధు , ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ పర్యవేక్షణలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన తేదీ 15,12,2024 నా, ఆదివారం గోదావరిఖని పట్టణంలోని, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు మాజీ శాసనసభ్యులు,సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంక రెడ్డి హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం , హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు నారాయణ పూలమాలవేసి నివాళులర్పించి జ్ఞానమాల కార్యక్రమాన్ని కొనసాగించారు, ఘనంగా జరిగిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో, సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం , హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు నారాయణ, ,,ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య , జాతీయ కార్యదర్శి , కొంకటి లక్ష్మణ్ ,, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంపల్లి సతీష్ , రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శ్రీఇరుగురాల కిష్టయ్య ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ ,ఆలయ ఫౌండేషన్, సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్లు ఆకునూరి బాల అంకుష్ , ఈ%శీ%డిబిల్లి రవీందర్ కుమార్,గద్దల శశిభూషణ్,జనగామ రాజనర్సు ,పెగడపల్లి నారాయణ, ఆకునూరి రాజయ్య , ఎండి నవాబ్, శనిగరపు రామస్వామి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కందుకూరి రాజారత్నం, సిపిఐ ఏఐటీయూసీ నాయకులు

ఎం ఏ కరీం , శ,శనిగరపు చంద్రశేఖర్, బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి , మారపల్లి,రవికుమార్ , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తుల నాగరాజు , పంజా అశోక్ , పెరిక రవి ,,ఇందారపు రవి , కాశి పాక రాజమౌళి , దొమ్మటి శేఖర్, ఉప్పులేటి పవన్ కుమార్ , కోరే శంకర్ , శోభన్, డప్పు మల్లేష్ , రామగిరి రమేష్ , మడి పెద్ది రమేష్ శనిగరపు రాజుగారు, పెద్దెల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు,

# నేడుప్రజావాణిరద్దు కలెక్టర్ ఆదర్శ్ సురభి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా** : జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు జరుగుచున్నందున డిసెంబర్ 16 న సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదివారం ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరు ఫిర్యాదులు తీసుకొని రావద్దనివారుతెలిపారు.

# నిజమైనపేదలకే ఇందిరమ్మఇళ్ల

## మండ్లదేవన్న నాయుడు కాంగ్రెస్ పార్టీనాయకులు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా** :ఇందిరమ్మ ఇళ్ల నిజమైన పేదలకు నిర్మించి ఇవ్వాలని సర్వే జరుగుతుందని, ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకుఇందిరమ్మ ఇళ్ల సర్వే వనపర్తి పట్టణంలో 1.వ వార్డ్ రాయి గడ్డ వీధి మరియు నడింగేరి సర్వే పూర్తయిందని లోలిస్టులో పేరు ఉన్నవాళ్లు సర్వే అధికారులకు సహకరించాలనికాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడుప ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తొలినాళ్లలోనే ప్రజా పాలన కార్యక్రమం ద్వారా పేదల అవసరాలను ప్రభుత్వం గుర్తించిందన్నారు ఇందిరమ్మ ఇళ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు అని అప్ ద్వారా వీరిలో అర్హులను ప్రభుత్వం గుర్తిస్తుందని ఆయన అన్నారు.

# బాధ్యులను కఠినంగా శిక్షించాలి



**అగ్నిధార న్యూస్, మేడిపల్లి మండలం, డిసెంబర్ 15:** అప్పుడే పుట్టిన బాలుడిని వ్యవసాయ బావిలో పడేసిన సంఘటన జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే కట్లకుంట గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో అప్పుడే పుట్టిన శిశువు మృతదేహం స్థానికులకు కనిపించింది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి ఎస్సై శ్యామ్ రాజ్ చేరుకొని శిశువు మృతదేహాన్ని వెలికి తీసి జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ పాపం ఎవరిది అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు బాధ్యులైన వారిని పట్టుకుంటామని పోలీసులు అన్నారు.శిశువు మృతదేహాన్ని చూసిన స్థానికులు బాధ్యులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు.

# విజ్ఞాన విహార యాత్రకు వెళ్లిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**అగ్నిదారన్యూస్:ఎండపల్లి** : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం విజ్ఞాన, విహార యాత్రకు వెళ్లినట్లు ప్రధానోఉపాధ్యాయుడు చందూరి రాజిరెడ్డి తెలిపారు.విజ్ఞాన విహారయాత్ర లో భాగంగా కాళేశ్వరం, రామప్ప, లక్నవరం లను సందర్శించారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూరు మండలం లోని కాళేశ్వర శ్రీ ముక్తీశ్వర ఆలయ ప్రాశస్త్యాన్నికాకతీయ రాజుల కళ వైభవాన్ని, రామప్ప శిల్పి అద్భుత పనితీరును, లక్నవరం చెరువు, చెరువుల వల్ల సాగు తాగునీట వనరు, తీగల వంతెన అందాలను కాకతీయుల గొలుసు కట్టు చెరువుల నిర్మాణ విధాన, విజ్ఞానాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీమతి ఎస్. రమాదేవి, ఆర్. మాలతి, వి. ప్రశాంత్, ఎన్. నరేష్ కుమార్, కే. కృష్ణారెడ్డి మరియు శిరీష విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలోనేత్ర దానం..!




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** :ˇమాన్ పూర్ మండల కేంద్రంలోని కేశవ నగర్కు చెందిన ఓరగంటి రాజమ్మ అనే వృద్ధురాలు శనివారం మృతి చెందింది. ఛత్రపతి శివాజీ యువసేన మండల అధ్యక్షులు, మనవడు జంగపిల్లి సతీష్ ప్రత్యేక చొరువతా వారి అమ్మమ్మ రాజమ్మ నేత్రాలను లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలను దానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు బొజ్జ నర్సింహాచారి, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు జంగపెల్లి శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు జంగవెల్లి అజయ్, జంగవెల్లి చిన్న శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత జయంతోత్సవాలను జయప్రదం చేయండి





## రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ పోటీ

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** భారత కమ్యూనిస్టు పార్టీ రామగుండం నగర సమితి జనరల్ బాడీ సమావేశం ఈరోజు స్థానిక భాస్కరరావు భవన్లో సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కమ్యూనిజాన్ని ఆదరిస్తున్నారని అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి రావడమే తార్కానమని వారన్నారు.రేపు డిసెంబర్ 26న సిపిఐ పార్టీ 100 సంవత్సరాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా వాడవాడనా గ్రామ గ్రామాన వంద వసంతాల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.100 సంవత్సరాల చరిత్రలో కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు చేసిందని రైతులు కార్మికులు కర్షకులు విద్యార్థులు యువకులు మహిళలకు సంబంధించిన అనేక హక్కులు సాధించడంలో కమ్యూనిస్టు పార్టీ పోరాటం ఏనలేనిదని కొనియాడారు.యూపీఏ వన్ ప్రభుత్వంలో చేరడం ద్వారా ఉపాధి హామీ పథకంతో పాటు అనేక ప్రగతిశీల పథకాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. నేడు కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం ఒకే దేశం ఒకే ఎన్నిక అంటూ జమిలి ఎన్నికలకు తహతలాడుతున్నారని భారత దేశంలో ప్రజలకు పన్నుల భారాన్ని మోపుతూ నిత్యవసర ధరలు ఆకాశాన్ని కంటున్నా పెట్రోల్ గ్యాస్ లాంటి వాటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాకుండా ఒక్కో వస్తువుకు ఒక్కోరకమైన పనులు విధిస్తూ ఒకే దేశం ఒకే ఎన్నిక దేనికోసం అని ప్రశ్నించారు.రాబోయే కాలం అంతా ఎన్నికల కాలమని స్థానిక సంస్థలతో పాటు పంచాయతీ మండల ఎన్నికలు జరుగుతాయి గనుక భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నాయకులు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ రేపు రాబోయే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచి కౌన్సిల్లో అడుగు పెట్టాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సహాయ కార్యదర్శి గోశిక మోహన్ మాజీ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్ కేంద్ర కార్యదర్శి కే స్వామి ఆర్.జీ.1 కార్యదర్శి ఆరెల్లి పోషం నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఒడెమ్మ ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కన్నం లక్ష్మీనారాయణ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తో పాటు 200 మంది పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ప్రజానాట్యమండలి కళాకారులు ఎజ్జ రాజయ్య, వై.లేనిన్ ,మొండి, దప్పు రాజు, ఆసాల రమ విప్లవ గేయాలు ఆలపించడం జరిగింది

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులు పాల్గొనాలి

## దేవాలయ కమిటీ చైర్మన్ పవన్ కుమార్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం రాంపురం గ్రామంలో దక్షిణ భాగమున వెలసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వార్ల ప%శీ%చమ రాత్రి బ్రహ్మోత్సవాలు తేదీ 12- 12- 2024 గురువారం నుండి 17- 12- 2024 మంగళవారం వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నందున చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవాలయ కమిటీ చైర్మన్ పవన్ కుమార్ రెడ్డి అన్నారు.అదేవిదంగా 16-12- 2024 సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు దేవాలయం చుట్టూ బండ్లు తిరుగుట కార్యక్రమం జరుగుతుంది. 17- 12-2024 మంగళవారం స్వామివారికి చక్రతీర్థం, గరుడసేవ, నాగబలి, నిర్వహించడం జరుగుతుంది కావున ఉత్సవాలకు గ్రామ ప్రజలతో వారి బంధువులు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని పవన్ కుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ కాకి అమృత, దేవాలయ కార్యనిర్వాహక అధికారి స్నేహలత, ఆలయ కమిటీ సభ్యులు, స్వామి గౌడ్, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, ఆలయ అర్చకులు నరసింహ చారి, విష్ణువర్ధన్ చారి,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అభయహస్తం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన రవీంద్ర చారి అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందియున్నారు.వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు వారికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన 60 వేల సీ.ఎం.ఆర్.ఎఫ్ సహాయ నిధి చెక్కు టి రవీంద్ర చారి కి డోకూరి ప్రభాకర్ రెడ్డి, వెల్జాల్ కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు ఈ సందర్భంగ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజల ఆరోగ్యం కోసం వారి సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తూతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్లె కేడీ అంబాజీ,మాజీ ఉప సర్పంచ్ అజీజ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, అశోక్ బాబు, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరీఫ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేస్తా....

## ప్రమాణ స్వీకారం చేసిన చైర్పర్సన్ ఈర్ల స్వరూప పాలకవర్గం.

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** ఆదివారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై నూతన మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప వైస్ చైర్మన్ కూర మల్లా రెడ్డి పాలకవర్గం సభ్యులను ఘనంగా సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గంచే మార్కెట్ రీజనల్ డైరెక్టర్ పద్మావతి ప్రమాణ స్వీకారం చేయించారు.చైర్మన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లా రెడ్డి, పాలకవర్గం సభ్యులుగా ఆళ్ల సుమన్ రెడ్డి (పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ), కొమ్ము కర్ణాకర్ (కనగర్తి), వేగోళపు పెద్ద రాజేశం (తుర్కల మద్దికుంట), పిట్టల కొమురయ్య (పిట్టల ఎల్లయ్యపల్లి కనగర్తి), గౌస్ మియా (అందుగులపల్లి), గోపతి సదానందం (ఓదెల), కొల్లూరి రాంచంద్రం (కొలనూరు), తిప్పారపు ప్రభాకర్ (గూడెం), సరోత్తం రెడ్డి (పెద్ద బొంకూర్), (గౌరెడ్డిపేట),సోమ చంద్రయ్య (రాగినేడు), మాడగోని శ్రీనివాస్ గౌడ్ (గుర్రాంపల్లి), కొలిపాక కనకయ్య ఎడ్ల మహేందర్ (పెద్దపల్లి) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. గత బీ ఆర్ ఎస్ పాలనలో రైతులు అరిగోస పడ్డారని, ధాన్యం కోతల పేరుతో రైతుల సొమ్ములు దోచుకున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఎలాంటి కోతలు లేకుండా మద్దతు ధరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశామని, సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 -బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ. 500/- బోనస్ చెల్లిస్తామని రైతులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మరో వారంలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మార్కెట్లలో సౌకర్యాలు మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు..` ఎద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని అలాగే పెద్దపల్లి పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్దపల్లిలో బైపాస్ రోడ్డు నిర్మాణం మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ప్రజల చిరకాల వాంఛ బస్ డిపో ఏర్పాటు, రూ.80 కోట్లతో మానేరుపై రూపునారాయణపేట వద్ద హైలెవల్ వంతెన నిర్మాణం, రూ. 80 కోట్లతో పెద్దపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించానని చెప్పారు. హాస్టల్లో నాణ్యమైన ఆహారం అందించేందుకు మెస్ చార్జీలు 40 శాతం పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. చేసిన పనులను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కష్టపడే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. పెద్దపల్లిలో పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. 6 గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తామన్నారు. పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ఉన్నత శ్రేణి మార్కెట్ కార్యదర్శి పృథ్వీరాజ్ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప సురేందర్, ప్రకాష్ రావు, తిరుపతి రెడ్డి, విండో చైర్మన్లు నరసింహ రెడ్డి, చింతపండు సంపత్, నాయకులు గోపగాని సారయ్య గౌడ్, నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్,బండారి రాంమూర్తి, జడల సురేందర్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఆయకట్టి చివరి వరకు నీరందిస్తాం





## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** పెద్దపల్లి,కాల్వశ్రీరాంపూర్ రైతులకు ఎస్సారెస్పీ కాలువలు పూడిక తీయించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాననిఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ...ఆదివారం రోజున పెద్దపల్లి శివారులోని బండారుకుంట ప్రాంతంలో ఉన్న ఎస్సారెస్పీ డి 83/22ఆర్ నుంచి కాల్వ శ్రీరాంపురం మండలంలోని ఇదిలాపూర్ వరకు ఉన్న 83 కాలువను స్థానిక నాయకులతో ఎస్సారెస్పీ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.. డి 83 /22ఆర్ ఎస్సారెస్పీ కాలువలో అక్కడక్కడ పూడికతో నిండిపోయి ఉందని కాలువల పూడికను తొలగించడంతోపాటు, ఎస్సారెస్పీ కాలువ అక్కడక్కడ కొంత డ్యామేజి ఉన్న మరమ్మత్తులు చేయించడం జరుగుతుంది అన్నారు. రాబోయే వేసవిలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు చివరి ఆయకట్టు ప్రాంతాలకు కాల్వ మరమ్మతులు చేయించి రైతుల పంటలకు సాగునీరు అందించడం జరుగుతుంది అన్నారు. గత వేసవిలో కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పెట్ శివారులో ఎస్సారెస్పీ కాలువ పూటికతో నిండిపోగా స్వయంగా ఎక్స్వేటర్ సహాయంతో సుమారు మూడు కిలోమీటర్ల మేర గురంపల్లి శివారు వరకు ఎస్సారెస్పీ కాలువ పూడిక పూడిక తీయించడం జరిగిందన్నారు .సందర్భంగా కాలువలు పూడిక తీయడంతో పాటు కాలువలు ఎక్కడైనా కొంత డ్యామేజి ఉన్న మరమ్మతులు త్వరగా చేపట్టాలని ఎస్ ఆర్ ఎస్ పి అధికారులను ఎమ్మెల్యే విజయరమణా రావు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సారయ్య గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్లు నర్సింహా రెడ్డి,రామిడి తిరుపతి రెడ్డి,ఎనగందుల ప్రదీప్, భూతగడ్డ సంపత్,అరె సంతోష్,గజానావేణి సదయ్య,తూముల శుభాష్, ఉప్పు రాజు, కలవేన మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# దేశాయిపల్లి గ్రామానికి చెందిన యువతికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగం

## ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికైన దేశాయిపల్లి జ్ఞాన వర్షిని



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని దేశాయపల్లి గ్రామానికి చెందిన జ్ఞాన వర్షిని ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికైనది. ఉద్యోగాలని కాదని ఇటీవల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ గా కూకట్ పల్లి జిహెచ్ఎంసి లో విధులు నిర్వహిస్తుంది ఈ సందర్భంగా జ్ఞాన వర్షిని వారి తల్లిదండ్రులు బీజం జ్ఞానేశ్వర్ రాజారెడ్డి లకు దేశాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాఘవేందర్ యాదవ్ మరియు గ్రామస్తులు హైదరాబాదులోని వారి నివాసం యందు కలిసి శాలువ పూలమాలలతో పూలబొకే అందించి చేశా ఘన సన్మానం చేశారు. జ్ఞాన వర్షిని మాట్లాడుతూ ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లు నేను ఎంత ఎదిగిన తల్లితండ్రులను నా ఊరిని ఎన్నటికీ మర్చిపోయానని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాఘవేందర్ మాట్లాడుతూ జ్ఞాన వర్షిని గ్రామానికి ఆదర్శంగా నిలిచారు. ప్రతి ఒక్కరూ జ్ఞాన వర్షినిలా కష్టపడి చదివి ఇలాంటి పెద్ద ఉద్యోగాలు సాధించాలి మన ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజం భీంరెడ్డి, బీజం గుండారెడ్డి, చెన్నయ్య, వెంకటయ్య, అంజయ్య, వెంకట్ రాములు, మాజీ వార్డ్ నెంబర్ కృష్ణ, కేశవులు, మూస అంజలయ్య ,మల్లేష్, భగవంతు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కే.కే. ఓ.సి ని,సందర్శించిన మందమర్రి జనరల్ మేనేజర్



**అన్ని ధార న్యూస్. మందమర్రి డిసెంబర్ 15. :** సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం కే.కే ఓ.సీ ని మందమర్రి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ తో.. కలిసి సందర్శించారు, ముందుగా జి.ఎం జి. దేవేందర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు,ఈ కార్యక్రమంలో సి %డ% ఎం.డి బలరాం మాట్లాడుతూ...నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషి చేయాలని,ఎల్లప్పుడు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని వారు అన్నారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సూర్యనారాయణ,కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య,అధికారులు పాల్గొన్నారు.

సోమవారం 16 డిసెంబర్ 2024
http://www.agnidharanews.com అగ్నిధార నిజాల నిప్పు కణిక

# వివాదాల మోహన్ బాబు

**హైదరాబాద్ :** మంచు మోహన్‌బాబు.. 500 సినిమాలకు పైగా నటించి.. 50 సినిమాల వరకూ నిర్మించి.. ఇంట్లో ముగ్గురు బిడ్డలను నటులుగా ఇండస్ట్రీకి అందించి.. టాలీవుడ్ మెయిన్ పిల్లర్లలో ఒకడిగా నిలిచిన వాడు. నటన విషయంలో మోహన్ బాబు టాలీవుడ్‌లోనే వన్ ఆఫ్ ది గ్రేటెస్ట్ అనొచ్చు. హీరోయిజమైనా, విలనిజమైనా, పౌరుషమైనా... పౌరాణిక మైనా.. చివరకు కామెడీ అయినా సరే.. మోహన్‌బాబుకు తిరుగులేదు. అద్భుతమైన పాత్రలతో అలరించడమే కాదు.. అంతకంటే మంచి చిత్రాలను ప్రొడ్యూసర్‌గానూ అందించారు. 75ఏళ్ల పై వయసులో ఇప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీకి ఓ పెద్దదిక్కుగా ఉన్నారు. ఇదంతా మోహన్‌బాబుకు ఓ సైడు... ఇంకో వైపు చూస్తే.. ఆయన ప్రొఫెషనల్.. పర్సనల్ లైఫ్ లో బోలెడు వివాదాలున్నాయి. ఇప్పుడు ఇంట్లో గొడవ రచ్చకెక్కింది కానీ.. అంతకు ముందు నుంచే ఆయన చుట్టూ చాలా గొడవలున్నాయి. ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో ఏం జరిగిందో తెలీదు అయితే తిరుపతి రంగంపేట దగ్గర శ్రీ విద్యానికేతన్ పెట్టిన దగ్గర నుంచీ చాలా విషయాలు అందుబాటులో ఉన్నాయి. తిరుపతి రంగంపేట దగ్గర పాతికేళ్ల కిందటే మోహన్‌బాబు విద్యాసంస్థ ఏర్పాటు చేశారు. ఇప్పుడది వందల ఎకరాల్లో యూనివర్సిటీగా రూపుదిద్దుకుంది. ఆ విద్యాసంస్థ దారి విషయంలో 1999లో ఊరి వాళ్లతో గొడవైంది. దానిని చిత్రీకరించడానికి వెళ్లిన మీడియా ప్రతినిధిపై దాడి చేసి కెమెరా ధ్వంసం చేశారు. ఆర్థిక పరమైన లావాదేవీల విషయంలో అప్పటి తిరుపతి టీడీపీ నేత, మాజీ మునిసిపల్ ఛైర్మన్ కందాటి శంకర్‌రెడ్డిపై మోహన్‌బాబు అనుచరులు దాడి చేశారు. అప్పట్లో నటుడు శ్రీహరి కూడా ఆ గొడవలో ఉన్నట్లు బయటకు వచ్చింది. ఆయన మోహన్‌బాబుతో శ్రీరాములయ్య సినిమాలో నటిస్తున్నారు. శ్రీహరితో స్నేహం ఉన్న మోహన్ బాబు ఆయన్ను తీసుకెళ్లారు. రివాల్వర్‌తో శంకర్‌రెడ్డిని బెదిరించారని ప్రచారం జరిగింది. మోహన్‌బాబుకు కోపం ఎక్కువ. ఈ విషయం ఆయన కూడా చాలా సందర్భాల్లో అంగీకరించారు. తనది ధర్మాగ్రహం అని.. అన్యాయం జరుగుతుంటే సహించలేనని ప్రశ్నిస్తానని పలు సందర్భాల్లో చెప్పారు. అయితే ఈ కోపం కాస్త తీవ్రమై తన సినిమాల్లో నటులపై దురుసుగా ప్రవర్తించడం, చేయు చేసుకోవడం వరకూ వెళ్లేదని ఇండస్ట్రీ వాళ్లు అంటుంటారు. పెదరాయుడు సినిమా షూటింగ్



సమయంలో సీనియర్ నటి జయంతిపై కోప్పడటమే కాకుండా చేయు చేసుకున్నారని బాగా ప్రచారం జరిగింది. అది పెద్ద గొడవగా మారడంతో అప్పట్లో దాసరి నారాయణరావు ఆ తగవును తీర్చారని చెబుతారు. ఆ తర్వాత విష్ణు బాబుతో తీసిన మొదటి సినిమా విష్ణు లో హీరోయిన్ శిల్పా శివానంద్ విషయంలో కూడా ఆయన ఇలాగే ప్రవర్తించారు. ఆమెపై కూడా చేయి చేసుకున్నారా లేదా అన్నది క్లారిటీ లేదు కానీ ఆమెతో అయితే గట్టిగానే గొడవ అయిన విషయం మాత్రం నిజం. మోహన్‌బాబు గొడవలన్నింటిలోకి పెద్దది, ముఖ్యమైంది.. తెలుగు సినిమా వజ్రోత్సవాల సమయంలో జరిగిందే. చిరంజీవిపై పరోక్షంగా చేసిన వ్యాఖ్యల వల్ల జరిగిన రగడ.. అంతా ఇంతా కాదు. తెలుగు సినిమా 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అప్పట్లో సినిమా పెద్దలు చిరంజీవికి లెజండరీ అవార్డు ఇద్దాం అని ప్రతిపాదించారు. దీనిని మోహన్‌బాబు అంత పెద్ద వేదికపైనే 'ఎవరు లెజండరీ.. ఎవరు సెలబ్రిటీ' అని ప్రశ్నించారు. రాజ్యసభకు ఎంపికై.. పద్మశ్రీ తీసుకున్న తనకు అర్హత లేదా అన్నారు. రాజ్యసభకు ఎంపికై.. పద్మశ్రీ తీసుకున్న తనకు అర్హత లేదా అన్నారు. ఆ వెంటనే చిరంజీవి సోదరుడు పవన్ కల్యాన్.. మోహన్‌బాబు ను ఉద్దేశించి.. "తమ్ముడూ మోహన్‌బాబు" అనడంతో వివాదం మరింత పెద్దదైంది. ఈ గొడవ ముదరడంతో చిరంజీవి తనకు ఆ అవార్డు వద్దని వారించి.. కుదిరితే తెలుగు సినిమా వందేళ్ల ఫంక్షన్లో తీసుకుంటా అన్నారు. మోహన్‌బాబు నటుడు మాత్రమే కాదు.. రాజకీయాల్లోనూ క్రియాశీలకంగానే ఉన్నారు. తెలుగుదేశం పార్టీతో సన్నిహితంగా ఉన్న ఆయన ఆ పార్టీ తరపున రాజ్యసభకు వెళ్లారు. ఎన్టీఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న మోహన్‌బాబు ఆయన్ను పదవీచ్యుతుడిని చేసే సమయంలో చంద్రబాబు వెంట ఉన్నారు. ఆ తర్వాత కొన్నాళ్లకే చంద్రబాబుతో గొడవ అయింది. దీంతో ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఆ తర్వాత నుంచీ చంద్రబాబును వ్యతిరేకిస్తూ వచ్చిన మోహన్‌బాబుకు.. చంద్రబాబుతో వ్యాపార గొడవలు కూడా వచ్చాయి. హెరిటేజ్‌ను ప్రారంభించినప్పుడు మోహన్‌బాబు కూడా అందులో ఓ డైరెక్టర్. అందులో వాటాల విషయంలో చంద్రబాబుతో విభేదించారు. ఆ తర్వాత వైఎస్సార్‌కు, ఆయన కుమారుడు జగన్‌కు సన్నిహితంగా ఉన్న మోహన్‌బాబు 2014-19లో చంద్రబాబు పై గట్టిగానే మాట్లాడారు. వేలాది మంది విద్యార్థులను రోడ్లపైకి తెచ్చి.. ఫీజు రీయింబర్స్మెంట్ చేయడం లేదంటూ.. తిరుపతి రోడ్డుపైన పడుకున్నారు. ఆ తర్వాత.. తర్వాత చంద్రబాబుతో కొద్దిగా సర్దుబాటు అయింది. మోహన్ బాబు ఫ్యామిలీలో చాలా కాలం హెయిర్ డ్రెస్సర్ గా పనిచేసే నాగ శ్రీను అనే వ్యక్తితో గొడవ అయింది. ఆయనపై ఫ్యామిలీ దొంగతనం కేసు పెట్టగా.. ఆ వ్యక్తి తనను వేధించారని కులం పేరుతో దూషించారని ఆరోపణలు చేయడంతో పెద్ద గొడవే జరిగింది. ఇక ఆయన మాటల వల్ల జరిగిన రచ్చలు అనేకం. రంగంపేటలో మోహన్‌బాబు యూనివర్సిటీ ఎదురుగా ఉండే దుకాణాల విషయంలో చిన్న చిన్న గొడవలు చాలా జరిగాయి. ఈ దుకాణదారులను యూనివర్సిటీ వాళ్లు ఇబ్బంది పెడుతున్నారని మనోజ్ వాళ్లకు బహిరంగంగా మద్దతు ఇచ్చారు. అక్కడ నుంచే ఇంట్లో గొడవలు పెరుగుతూ వచ్చాయి. ఓ నటుడిగా తిరుగలేని స్టార్ అయిన మోహన్‌బాబు వ్యక్తిగా మాత్రం ట్రోలింగ్ స్టార్. ఆయన, ఆయన కుటుంబం చేసిన వ్యాఖ్యలు, చేష్టల వల్ల అనేక సార్లు వీళ్లు ట్రోలింగ్‌కు గురయ్యారు. తమ కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని పనిగట్టుకుని చేశారని మంచు విష్ణు అనేక సార్లు చెప్పిన దాంట్లో నిజం ఉండొచ్చేమో కానీ.. వీళ్లు సోషల్ మీడియాలో పలుచన అయింది కూడా అంతే నిజం. మోహన్‌బాబు దురుసుతనంతో.. మంచువిష్ణు ఫన్నీ కామెంట్లతో.. మంచు లక్ష్మి తనదైన మేనరిజం, యాక్సెంట్‌తో ఫేమస్ అయ్యారు. వీళ్లంతా ఓ టైప్ అయితే మనోజ్ ఇంకో రకం. ఇంట్లో ఉన్న అందరిపైనా ట్రోలింగ్ రావడం వీళ్ల విషయంలోనే జరిగింది.

# గోవాకు తగ్గుతున్న పర్యాటకం

**పానాజీ :** భారత్ ఎన్నో అందమైన ప్రదేశాలకు, సహజ సిద్ధమైన అందాలకు నిలయం. ప్రకృతి ప్రేమికులను ఆకర్షించే దట్టమైన అడవులు ఉన్నాయి. చారిత్రక ప్రదేశాలు ఉన్నాయి. ఆధ్యాత్మిక క్షేత్రాలకు అయితే కొదువ లేదు. ఇక బీచ్‌లు దేశంలో అనేకం ఉన్నాయి. అయితే గోవా బీచ్‌లు ఇక్కడ చాలా ప్రత్యేకం. ఇక్కడికి దేశంతోపాటు విదేశాల నుంచి కూడా టూరిస్టులు వస్తుంటారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి టూరిసమే ప్రధాన ఆదాయ వనరుగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా టూరిజం అభివృద్ధికి, పర్యాటకుల రక్షణకు అనేక చర్యలు తీసుకుంటున్నాయి. దీంతో విదేశీ పర్యాటకులను కూడా గోవా ఆకర్షిస్తోంది. ఏటా లక్షల మంది ఇక్కడి బీచ్‌లకు వస్తుంటారు. అయితే ఇటీవల గోవాకు వచ్చే పర్యాటకులు తగ్గుతున్నారు. దేశీయ పర్యాటకులతోపాటు విదేశీ పర్యాటకుల సంఖ్య తగ్గుతోంది. గోవా రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు ఐదేళ్లుగా తగ్గిపోతున్నారు. 2019లో గోవాకు రికార్డుస్థాయిలో 85 లక్ష మంది వచ్చారు. 2023 నాటికి ఆ సంఖ్య 15 లక్షలకు పడిపోయింది. ఈ లెక్క ప్రకారం 75 శాతానికిపైగా టూరిస్టులు తగ్గిపోయారు. కరోనా కారణంగా 2020లో కేవలం 2 లక్షల మంది, 2021లో 5 లక్షల మంది, 2022లో 12 లక్షల మంది మాత్రమే వచ్చారు. రష్యా, బ్రిటన్ నుంచి ఎక్కువగా టూరిస్టులు వచ్చేవారు. వారంతా ఇప్పుడు శ్రీలంకకు వెళ్తున్నారు. ఇక భారతీయ టూరిస్టులు ఎక్కువగా థాయ్‌లాండ్, మలేషియా వెళ్తున్నారు. దేశంలోని పర్యాటక ప్రదేశాలను చూడడం కన్నా ఫారిన్ వెళ్లడం మేలని భావిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. విమాన చార్జీలు తక్కువగా ఉండడం, వివిధ సంస్థలు ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తుండడం, గోవా వెళ్తే అయ్యే ఖర్చులతో పోలిస్తే.. విదేశీలకు



వెళ్తే అయ్యే ఖర్చు దాదాపు సమానంగా ఉండడంతో చాలా మంది, ముఖ్యంగా వయుత ఫారిన్ ట్రిప్‌కే మొగ్గురూపుతున్నారు. ఇక ఏటా గోవాకు వచ్చే ఫారిన్ టూరిస్టులు కూడా తగ్గిపోతున్నారు. థాయ్‌లాండ్, శ్రీలంగ, మలేషియా, మాల్దీవులు టూరిస్టులను ఆకట్టుకుంటున్నాయి. ఇక కొన్ని దేశాల్లో ఖర్చు తక్కువగా ఉండడం కూడా విదేశాలకు వెళ్లేందుకు కారణంగా పరిశీలకులు చెబుతున్నారు. ఇక గోవాలో టాక్సీ మాఫియా విదేశీ టూరిస్టులను ఇబ్బంది పెడుతోంది. గతంలోనూ వెలుగు చూశాయి. వాటికారణంగా టూరిజం ఇమేజ్ దెబ్బతింటోంది. ఇక గోవాలో అసౌకర్యాలు, గోవా టూరిస్టు డెస్టినేషన్‌గా ఎంచుకవడానికి ఫారిన్ టూరిస్టులు వెనుకాడుతున్నారు. ఐదేళ్లుగా పర్యాటకుల సంఖ్య తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇక థాయ్‌లాండ్, వియత్నాం, ఇండోనేషియాతో పోలిస్తే మన గోవాలో సౌకర్యాలు తక్కువగా ఉన్నాయ. దీంతో తెలుగు టూరిస్టులు కూడా గోవాకు వెళ్లకుండా ఫారిన్ ట్రిప్ వేస్తున్నారు. మౌలిక సదుపాయాలు, రవాణా, ఇతర టూరిస్టుల భద్రత విషయంలో గోవాకన్నా చురుగ్గా ఉన్నాయి..

# సంగారెడ్డి నుంచే యుద్ధ ట్యాంకర్లు

**మెదక్ :** సరిహద్దుల్లో బాంబుల గర్జనలు చేసే యుద్ధ ట్యాంకర్లు.. సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ చెరువులో ప్రత్యక్షమయ్యాయి. భారీ ఆకారంతో యుద్ధ మైదానాల్లో పరుగులు తీసే ఈ ట్యాంకర్లు చెరువులో పడవల ప్రయాణిస్తూ.. స్థానిక ప్రజల ఆకట్టుకున్నాయి. కొండలు, గుట్టలు, పర్వతాలను అధిరోహించే ఈ యుద్ధ ట్యాంకర్లు ఎందుకు మల్కాపూర్ చెరువులో దిగాయి. ఇక్కడి నీటిలో ఎందుకు చక్కర్లు కొట్టాయో తెలుసుకుందాం..సంగారెడ్డి జిల్లాలోని ఎద్దుమైలారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో యుద్ధ ట్యాంకర్లను తయారు చేస్తున్నారు. ఇక్కడ నుంచే వీటిని భారత సైన్యానికి అందిస్తుంటారు. ఇవి దేశం నలుమూలల భారత సైనిక దళాల్లో చేరి విధులు నిర్వహిసుంటాయి. అలాంటి ట్యాంకర్లు కఠినమైన మైదానం లోనే కాకుండా.. నీటిలోనూ ప్రయాణం సాగించేందుకు వీలుగా రూపొందించారు. యుద్ధక్షేత్రాల్లో ఎక్కడైనా కాలువలు, నదులు ఎదురైతే ఆ అడ్డంకులను సులువుగా అధిగమించేలా వీటిని డిజైన్ చేశారు. ఈ కారణంగానే యుద్ధ ట్యాంకర్లను మల్కాపూర్ లోని మైదాన ప్రాంతాలతో పాటు ఇక్కడి చెరువులోనూ ట్రైయల్ రన్ నిర్వహించారు. నీటిలో



ప్రయాణించేటప్పుడు ఇవి ఏ తీరుగా పనిచేస్తున్నా యో శాస్త్రవేత్తల బృందం పరీక్షించింది. ఈ సమయంలో యుద్ధ ట్యాంకర్లు, వాటి విన్యాసాలను వీక్షించేందుకు స్థానిక ప్రజలు గుమ్మిగుడారు. వీటి విన్యాసాలు ప్రయాణాన్ని చూసి స్థానికులు ఆశ్చర్యపడ్డారు. ఎద్దుమైలాపూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో తయారైన ఈ యుద్ధ ట్యాంకర్.. ఒక్కొక్కటి 14.5 టన్నుల బరువుతో రూపొందించారు. ఈ ట్యాంకర్ పై ఒకేసారి పదిమంది ప్రయాణం చేసే అవకాశం ఉంది. నేల మీదే కాకుండా నీటిలో ప్రయాణించే సమయం లోనూ ఈ ట్యాంకర్ పై పదిమంది ప్రయాణించవచ్చని చెబుతున్నారు. ట్రయల్ రన్ సమయంలోను ట్యాంకర్ పై పదిమంది కూర్చుని చెరువులో ప్రయాణించారు. ఇప్పటికే పెద్ద ఎత్తున ఈ తరహా యుద్ధ ట్యాంకుల్ని ఉత్పత్తి చేస్తున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ.. దాదాపు 3500 ట్యాంకర్లను భారత సైన్యానికి అందించింది. మరిన్ని ట్యాంకర్లను రూపొందిస్తూ సైనిక దళాలను పటిష్టం చేయడంలో విరామం లేకుండా కృషి చేస్తోంది ఎద్దుమైలారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ. ఇక్కడ తయారవుతున్న యుద్ధ ట్యాంకర్లను అనేక పరిస్థితుల్లో, వివిధ ప్రాంతాల్లో పరీక్షిస్తూ.. వాటి సామర్థ్యాలను పరిశీలిస్తుంటారు. వాటిలో ఏమైనా లోటుపాట్లుంటే.. సరిచేసి అప్ గ్రేట్ చేస్తుంటారు. అందుకే ఇక్కడ నిర్వహించిన ట్రయల్ రన్ లకు ప్రత్యేకత ఉంటుంది. పైగా.. ఈ ట్యాంకర్లు యుద్ధ క్షేత్రాల్లో కీలక భూమిక పోషిస్తుంటాయి కాబట్టి.. ఇలాంటి వెహికిల్స్ ఎంత సమర్థవంతంగా, అత్యాధునికంగా ఉంటే మన సైనిక దళాలు అంత పటిష్టంగా ఉంటాయి. ప్రస్తుతం మల్కాపూర్ చెరువులో ట్రయల్ రన్ నిర్వహిస్తున్న ట్యాంకర్లను.. ఇన్ఫాంట్రీ వెహికల్స్ గా పిలుస్తారని ఆర్టినెన్స్ ఫ్యాక్టరీ అధికారులు వెల్లడించారు. వీటిని యుద్ధ క్షేత్రాల్లో ప్రత్యర్థుల పోస్టులను స్వాధీనం చేసుకున్న తర్వాత సైనికులను, ఇతర సామాగ్రిని వేగంగా తరలించేందుకు వినియోగిస్తారని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని ఫ్యాక్టరీ నుంచి వేలాది ట్యాంకర్లను, వివిధ వేరియంట్లల్లో తయారు చేస్తుండగా.. ప్రస్తుతం పరీక్షలు జరుపుకున్న వాటిలో 7 రకాలున్నట్లు పేర్కొన్నారు. వాటిలోఒకదాన్ని ప్రస్తుత ట్రయల్ రన్ లో వినియోగించినట్లు తెలిపారు.

## సెకండ్ ఇన్నింగ్స్‌కు రెడీ అవుతున్న రోజా

**చెన్నై :** తెలుగు రాజకీయాల్లో నగరి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆర్కే రోజా అంటే ఫైర్.. ఫైర్ అంటే రోజా అన్నట్లు వ్యవహరించారు. ప్రత్యర్థులపై ఆమె చేసే విమర్శలు అంత ఘాటుగా ఉంటాయి. ఏ అంశంలోనైనా ప్రత్యర్థుల్ని ఏకిపారేయడం రోజా స్టైల్. నగరి నుంచి వరుసగా రెండుసార్లు గెలిచిన రోజా ఆ నియోజకవర్గం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గాలి



భాను చేతిలో ఘోర ఓటమిని మూటగట్టుకున్నారు. మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో రోజా భర్త, సోదరుల పెత్తనం పెరిగిపోయిందన్న విమర్శలు వెల్లువెత్తినా ఆమె పట్టించుకోలేదు. చంద్రబాబు, లోకేష్, పవన్ లపై మితిమీరిన విమర్శలు, సొంత పార్టీలో వ్యతిరేక కుంపటి, మంత్రి అయ్యాక హంగు ఆర్భాటం, విలాసవంతమైన జీవితం, విదేశీ ప్రయాణాలు.. ఇవే రోజాకు ప్రస్తుతం శాపాలుగా మారాయి. ఆ ప్రభావంతో గత ఎన్నికలలో సూమారు 45 వేల ఓట్లతో ఓడిపోయారు. ఎన్నికల ఫలితాల తరువాత ఏపీఐసీసీ చైర్మన్ గా, మంత్రిగా రోజాల చేసిన అక్రమాలతో పాటు, నియోజకవర్గం జరిగినా అవినీతిపై విచారణ కోరుతూ పెద్ద ఎత్తున కూటమి నేతలు సిఐడి కు ఫిర్యాదు చేశారు. ఆ క్రమంలో ఆడుదాం ఆంధ్ర, నగరిలో భూ అక్రమాలు, టీటీడీ ఉద్యోగులకు ఇచ్చిన ఇంటి స్థలాలకు సంబంధించి కోట్ల రూపాయల అవినీతిపై సీఐడీ లోతుగా విచారణ జరుపుతుందట. ఆ ప్రభావంతో ఎన్నికల తరువాత అప్పుడప్పుడు తిరుపతి జిల్లాలో తళుక్కుమన్న రోజా గత కొంత కాలంగా అసలు ఇటు వైపు చూడటమే మానేశారు. ఆమె చెన్నై, హైదరాబాదుల్లోనే ఎక్కువగా ఉంటున్నారు. సీఐడీ విచారణలతో రాజకీయంగా ఇబ్బందులు తప్పదని ఫిక్స్ అయిన అమె ఇప్పుడు రూట్ మార్చినట్లు టాక్ నడిస్తోంది. రోజా ఓడిపోయాక గతంలోలా పెద్దగా వాయిస్ వినిపించడం లేదు. అప్పుడప్పుడు ఏపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎక్స్ వేదికగా మాత్రమే పోస్టులు పెడుతూ ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆ క్రమంలో రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి సంబంధించి రోజా పెట్టిన ట్వీట్‌పై నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఘాటుగా స్పందించారు. నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లుంది మీ యవ్వారం. ముందు ఆ ప్యాలెస్‌కు.. మీ బెంజ్ కారుకు ఉన్న సంబంధం ఏంటో బయట పెట్టండని భాను నిలదీయడం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారింది. రోజా బెంజికారు ఎపిసోడ్ వైరల్‌గా మారడంతో .. లేనిపోని తలనొప్పులు ఎందుకని రోజా ట్వీట్ లు పెట్టడం కూడా తగ్గించేశారు. పార్టీ ఆదేశిస్తే తప్ప తనుకు తానుగా బయటకు వచ్చి స్పందించడం మానేశారు. ట్వీట్లు సైతం పార్టీ పంపితే పెడుతూ సైలెంట్ గా ఉంటున్నారంట. ఈమధ్య షర్మిల సైతం రోజా పెడుతున్న పోస్టులు అమెవీ కాదని వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న పనే అని ఆరోపించారు. ఏదేమైనా మున్ముందు దూకుడుగా వెళితే ఇబ్బందులు అని తెలిసే రోజా మౌనంగా ఉంటున్నారనే టాక్ వైసీపీలో నడుస్తోంది. అందుకే పొలిటికల్ హీట్ నుండి తప్పించుకోవడానికి సినిమాల వైపు చూస్తున్నారట రోజా.. తాను క్యారెక్టర్ రోల్స్ చేయడానికి రెడీ అంటూ తన టీమ్ ద్వారా టాలీవుడ్‌లోని పలువురు దర్శకులకు, తమిళ సినిమా నిర్మాతలకు సంకేతాలు పంపిస్తున్నారంట. నిజానికి రాజకీయాల వల్ల సినిమాలకి గుడ్ బై చెప్పారు కానీ ఒకప్పుడు క్యారెక్టర్ రోల్స్‌తో టాలీవుడ్‌లో, టీవీ షోల్లో రోజా బిజీగానే ఉన్నారు. 2013లో ఆమె టాలీవుడ్‌కి గుడ్‌బై చెప్పారు. అప్పటి నుండి ఫుల్ టైమ్ రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. కానీ బుల్లితెరపై జబర్దస్త్, ఎక్స్‌ట్రా జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి షోలు, పలు ఫెస్టివల్ ఈవెంట్స్‌లో మాత్రం పాల్గొంటూ వచ్చారు .. మంత్రి పదవి వచ్చిన తర్వాత బుల్లితెరకి కూడా బైబై చెప్పేశారు. అయితే ఇటీవల జబర్దస్త్ కాకుండా ఎదైనా షోలో అవకాశం ఇస్తే చేస్తానని ఆమె ప్రకటించారు. మొన్నీమధ్య కేసీఆర్ అనే సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కి గెస్ట్‌గా రావడం, పుష్ప సినిమాను అద్భుతంగా ఉందంటూ పొగడటం లాంటివి స్క్రీన్‌పై రీఎంట్రీ ఇవ్వడానికే అంటున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో అమెకు అవకాశాలు ఎంత ఎవరకు వస్తాయో అనేది డౌటే అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. డిప్యూటీ సిఎంగా పవన్ ఉండటం, తాజాగా నాగబాబుకు మంత్రి గా అవకాశం రావడంతో.. చిరంజీవి నుండి పవన్ వరకు అందరి పైన తీవ్రస్థాయి విమర్శలు చేసిన రోజాకు సినిమా ఇండస్ట్రీ నుంచి ఏ మేరకు మద్దతు లభిస్తుంది అన్నది అనుమానంగానే మారింది .. మరి టాలీవుడ్‌లో తిరిగి మేకప్ వేసుకోవాలనుకుంటున్న రోజా కోరిక తీరకపోతే.. ఆమె తమిళ ఇండస్ట్రీకి షిఫ్ట్ అయిపోతారా? అన్నది ఆసక్తికరంగా మారింది.

## ఆ ఇద్దరికి నో ఎంట్రీ బోర్డు

**మహబూబ్‌నగర్ :** పదేళ్లపాటు ఏకచత్రాధిపత్యంగా పాలించిన బీఆర్ఎస్‌కి ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఓటర్లు కోలుకోలేని షాక్ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఆ పార్టీ కేవలం రెండు సీట్లకే పరిమితం అయ్యింది. కేవలం గద్వాల, ఆలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లలో మాత్రమే గులాబీ జెండా ఎగిరి జిల్లాలో పరువు దక్కించుకుంది.



గద్వాల నుండి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ నుంచి అనూహ్యంగా బరిలో నిలిచిన విజయుడు విజయం సాధించారు. అయితే గెలిచిన తర్వాత గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో జిల్లా బీఆర్ఎస్‌లో ఒకే ఒక్కడుగా విజయుడు మిగిలిపోయారు. ఇక ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిచిన చల్ల వెంకట్రామిరెడ్డి సైతం బీఆర్ఎస్లోనే ఉండిపోయాడు. మిగిలిపోయిన ఈ ఇద్దరు కూడా ముహూర్తం చూసుకుని కాంగ్రెస్‌లోకి మారుతారన్న ప్రచారం జరిగింది. ముహూర్తం కుదరలేదో? మరే ఇతర కారణాలో తెలియదు కానీ వారి పార్టీ మార్పు వ్యవహారం అక్కడితో ఆగిపోయిందిగడచిన అసెంబ్లీ ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన సంపత్ కుమార్‌కు ఓటమి తప్పలేదు. తన అనుచరుడైన విజయుడుని అనూహ్యంగా బరిలో ఉంచి సంపత్ కుమార్ ఓటమికి కారణమయ్యారు చల్ల వెంకట్రామిరెడ్డి. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆయన గెలిపించుకున్న అభ్యర్థి డమ్మీగా ఉండిపోవాల్సి వస్తుందంట. తాను ఎమ్మెల్సీగా ఉండి తన అనుచరుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలో తమకు సరైన గుర్తింపు లేదని వెంకటరామిరెడ్డి మధనపడుతున్నారంటఆలంపూర్ ఎన్నికలలో పోటీ చేసి ఓటమిపాలైన ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ తన ఓటమికి ప్రధాన బాధ్యుడు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి అని ఆగ్రహంతో ఉన్నారంట.. అందుకే వారిద్దరినీ కాంగ్రెస్‌లో చేర్చుకోకుండా అడ్డం పడుతున్నారంట. ఈ క్రమంలో నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, ఇతరాత్ర వ్యవహారాలకు సంబంధించి సంపత్‌కుమార్ పెత్తనమే నడుస్తుంది. నియోజకవర్గం యాంత్రాంగం మొత్తం సంపత్‌కుమారే ఎమ్మెల్యే అన్నట్లు వ్యవహరిస్తుంది. అయినప్పటికీ ఏదో రకంగా కాంగ్రెస్‌లో చేరడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రయత్నాలు చేసి విఫలం అయ్యారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు తమ పార్టీకి ఎమ్మెల్యే లేడు అన్న లోటు తెలియకుండా అధకారిక కార్యక్రమాలలో పాల్గొంటుండగా.. బీఆర్ఎస్ శ్రేణులు తమ పార్టీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ.. ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఆ క్రమంలో కొంతకాలంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మౌనంగా ఉండి పోవడంతో నియోజకవర్గ ప్రజలు వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదలా ఉంటే ఇద్దరిలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్లో చేరిపోగా మిగిలిన ఎమ్మెల్యే విజయుడికి అవకాశం లేకుండా పోవడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ డోర్లు తెరుచుకోకపోవడంతో ఎమ్మెల్యే విజయుడు తప్పని పరిస్థితులలో బీఆర్ఎస్‌లో చురుగ్గా వ్యవహరించాలని చూస్తున్న కేడర్ సహకరించడం లేదంట.. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మాత్రం ఇప్పటికీ నియోజకవర్గం వైపు తొంగి చూడడం లేదు. ఎన్నికలలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలయ్యే పరిస్థితి లేకపోవడంతో.. స్థానిక సంస్థల ఎన్నికలలో అలంపూర్ నియోజకవర్గంలో గులాబీ పార్టీకి ప్రతికూల ఫలితాలు తప్పవన్న ప్రచారం సాగుతోంది

సోమవారం 16 డిసెంబర్ 2024

అగ్నిధార



# మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో అల్లు అర్జున్

## ఇక ఫుల్‌స్టాప్ పెట్టినట్టేనా!

మెగా ఫ్యామిలీ, అల్లు ఫ్యామిలీ వేరు వేరు. అల్లు అర్జున్ మెగా హీరో కాదు.. ఆయన అల్లు హీరో. ఆయనకు మెగాభిమానులు కాదు.. అల్లు ఆర్మీ ఉంది.. ఇది గత కొన్ని రోజులుగా వినిపిస్తూ వస్తున్న మాట. ఏపీలో జరిగిన ఎన్నికల సమయంలో అల్లు అర్జున్ చేసిన ఓ పని.. ఈ మాటని మరింత పటిష్టం చేసింది. అప్పటి వరకు అల్లు అర్జున్ అంటే ఇష్టపడే కొందరు మెగాభిమానులు కూడా ఆయన చేసిన పనితో ఆయనకు దూరం అయ్యారు. ఆయన ఏం చేశాడనేది పక్కన పెడితే.. చేసిన పని మాత్రం.. అల్లు అర్జున్‌పై నెగిటివ్‌కి కారణమైంది. ఇక అప్పటి నుండి మెగా ఫ్యామిలీ వర్సెస్ అల్లు ఫ్యామిలీ అనేలా ఆ ఫ్యామిలీల వ్యక్తులు, అభిమానులు మారిపోయారు. ఆ ప్రభావం 'పుష్ప 2' సినిమాపై కూడా పడింది. అయితే ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా. ముఖ్యంగా రాజకీయాలలో చెప్పినట్లుగా శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనేలా.. మెగా, అల్లు ఫ్యామిలీలలో కూడా ఇప్పుడు మార్పు వచ్చింది. మరీ ముఖ్యంగా సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్ తర్వాత మెగా, అల్లు ఫ్యామిలీలలో అప్పటి వరకు ఉన్న కోపాలు మొత్తం దూరమయ్యాయి. ఎంత కాదన్నా.. అల్లు అర్జున్‌కి మెగాస్టార్ చిరంజీవి కూడా తండ్రిలాంటి వారే. తన చిన్నప్పటి నుండి చిరు ఎంత కేర్ తీసుకున్నారో.. వాళ్ల ఫ్యామిలీలకు తెలుసు. మరీ ముఖ్యంగా రామ్ చరణ్‌ని, అల్లు అర్జున్‌ని ఆయన ఎప్పుడూ వేరు చేసి చూడలేదు. అల్లు అర్జున్ ఎదుగుదలను చిరంజీవి తన బిడ్డ ఎదుగుదలగానే చూశారు. ఆ విషయం ఎన్నో స్టేజ్‌ల మీద స్పష్టంగా కనిపించింది కూడా. అందుకే అల్లు అర్జున్.. చిరుని బాబా అని పిలుస్తారు. పవన్ కళ్యాణ్‌ని బాబాయ్ అని పిలుస్తుంటారు. కొన్నిసార్లు.. సక్సెస్ తాలుకూ ప్రభావం అన్ని మరిచిపోయేలా చేసినా.. మళ్లీ గుర్తుకు రావడానికి చిన్న ఝలక్ చాలు. అల్లు అర్జున్ లైఫ్‌లో ఇప్పుడదే జరిగింది.

ఇక విషయంలోకి వస్తే.. మధ్యంతర బెయిల్‌తో జైలు నుండి విడుదలైన అల్లు అర్జున్‌ని చూసి, పరామర్శించేందుకు శనివారం టాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తం ఆయన ఇంట్లోనే ఉంది. అయితే బన్నీ అరెస్ట్ అని తెలిసినప్పుడు వెంటనే షూటింగ్ ఆపేసుకుని వచ్చిన మెగాస్టార్, శనివారం మాత్రం ఎక్కడా కనిపించలేదు. కట్ చేస్తే.. ఆదివారం చిరంజీవి ఇంట్లోనే అల్లు అర్జున్ ప్రత్యక్షమయ్యారు. చిరంజీవి ఇంట్లో అల్లు అర్జున్ దంపతులు ఉన్న పిక్ ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ పిక్ చూసిన వారంతా.. ఇది కదా.. మెగాస్టార్ అంటే. గత కొన్ని సంవత్సరాలుగా అల్లు అర్జున్ ఏం కోల్పోయారో.. ఇప్పటికైనా తెలుసుకుంటే బాగుంటుంది. ఈ పిక్ చాలు.. ఇప్పటి వరకు వారి ఫ్యామిలీలో జరుగుతున్న అంతర్యుద్ధాలకు ఫుల్ స్టాప్ పడిందని చెప్పడానికి అంటూ ఇటు మెగా, అటు అల్లు అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఈ పిక్‌కు కామెంట్స్ చేస్తున్నారు. నిజంగా ఈ పిక్ అలాంటి సందేశమే ఇస్తే.. తెలుగు సినిమా ఇండస్ట్రీలో రాబోయే రోజుల్లో ఎన్నో గొడవలకు ముందే ఫుల్ స్టాప్ పడినట్లుగా భావించవచ్చనేది టాలీవుడ్ అభిమానుల మాట.

# విడుదల తేదీ ప్రకటించిన అనుష్క 'ఘాటి'




అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ మూవీని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను వదిలింది. ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. భారతదేశంలోని కొండ లోయలలో నివసించే జీవితాల ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇందులో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్‌గా, అనంతరం లెజెండ్‌గా ఎలా మారింది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే అంటూ మేకర్స్ తెలిపారు. ఇక కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది. ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# ఆ క్రేజీ టాలీవుడ్ డైరెక్టర్‌తో సూర్య సినిమా



సూర్య హీరోగా, చిరుత్తై శివ దర్శకత్వంలో వచ్చిన 'కంగువా' చిత్రం బాక్సాఫీస్ వద్ద బోల్తాపడింది. దీంతో సూర్య నెక్స్ట్ ప్రాజెక్ట్ పై ఫోకస్ చేయనున్నాడు. ప్రస్తుతం సూర్య చేతిలో కార్తీక్ సుబ్బరాజు ప్రాజెక్ట్ తో పాటు మరో ప్రాజెక్ట్ ఉంది. ఈ క్రమంలోనే ప్రముఖ టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ సూర్యని ముంబైలో కలిశారు. ఆయనతో పాటు హిట్ స్ట్రీక్ నడిపిస్తున్న క్రేజీ డైరెక్టర్ కూడా ఉన్నారు. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో ఓ క్రేజీ ప్రాజెక్ట్ తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ ఆ స్టార్ ప్రొడ్యూసర్, క్రేజీ డైరెక్టర్ ఎవరంటే..


'సార్' వంటి ఘన విజయం తర్వాత వెంకీ అట్లూరి–సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'లక్కీ భాస్కర్' సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. మరోసారి మోక్షజ్ఞ సినిమా కోసం వెంకీ అట్లూరితో నాగవంశీ జతకట్టిన విషయం కూడా తెలిసిందే. అయితే ఈ కాంబినేషన్ ఇంకోసారి కొలాబరేట్ కానున్నారు. అదే సూర్య కొత్త సినిమా కోసం. తాజాగా ఈ ముగ్గురు ముంబైలో కలిశారు. వెంకీ అట్లూరి కథ వినిపించారు. నాగవంశీ ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమయ్యారు. సూర్య కూడా ఆల్మోస్ట్ ఓకే చేసినట్లు తెలుస్తోంది. 'కంగువా' విషయానికి వస్తే.. భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటించారు. నవంబర్ 14న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది.



# మీడియాకు బహిరంగ క్షమాపణలు తెలిపిన మోహన్ బాబు

టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు మీడియాకు బహిరంగ క్షమాపణలు తెలిపాడు. మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో జర్నలిస్ట్‌కు తీవ్రగాయాలు కాగా.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలి అంటూ జర్నలిస్ట్ సంఘాలు అన్నీ ధర్నా చేయడం మొదలు పెట్టాయి. ఈ క్రమంలోనే యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ రంజిత్‌ను కలిసిన మోహన్ బాబు అతడికి బహిరంగ క్షమాపణలు తెలిపాడు. అనంతరం అతడి కుటుంబాన్ని పరమర్శించి.. ఆయన కుటుంబసభ్యులకు సారీ చెప్పారు. మెహన్ బాబుతో పాటు మంచు విష్ణు కూడా జర్నలిస్ట్ రంజిత్‌ను కలిసి పరమర్శించాడు. కాగా.. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.

# బాలకృష్ణ అఖండ 2తో పాపులర్ హీరోయిన్ కూతురు ఎంట్రీ!



తెలుగు ప్రేక్షకులు ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో టాప్‌లో ఉంటుంది అఖండ 2 బాలకృష్ణ బోయపాటి శీను క్రేజీ కాంబోలో వస్తోన్న ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ సినిమాతో టాలీవుడ్ సీనియర్ నటి కూతురు సిల్వర్ స్క్రీన్‌పైకి ఎంట్రీ ఇవ్వబోతుందన్న న్యూస్ ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ ఆ నటి ఎవరనే కదా మీ డౌటు. అలనాటి అందాల తార లయ కూతురు శ్లోక. అఖండ 2తో శ్లోక ఎంట్రీ దాదాపు ఫైనల్ అయిపోయినట్టేనని తెలుస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఇదే నిజమైతే మరి శ్లోక కోసం బోయపాటి ఎలాంటి పాత్రను రెడీ చేశాయనేది ఆసక్తి నెలకొంది. ఈ అప్‌డేట్ అఫీషియల్ అయితే మాత్రం శ్లోక్‌కు గ్రాండ్ డెబ్యూ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సీక్వెల్‌ను మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరో స్థాయికి తీసుకెళ్లడం ఖాయమని రీసెంట్‌గా విడుదల చేసిన ప్రోమో చెప్పకనే చెబుతోంది. ఈ నేల అసురుడిది కాదురా.. ఈశ్వరుడిది అంటూ ప్రోమోలో బాలకృష్ణ చెబుతున్న డైలాగ్స్ అంచనాలు పెంచేస్తున్నాయి. బోయపాటి అఖండ 2లో బాలకృష్ణను ఎలాంటి రౌద్రరూపంలో చూపిస్తాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఫస్ట్ పార్టులో ప్రగ్యాజైశ్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ లో నటించగా.. శ్రీకాంత్, జగపతిబాబు, పూర్ణ కీలక పాత్రలు పోషించారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com